14/10/56

GOLKONDA PATRIKA
Hyderabad - Dn.

సంపుటి 9 ... సంచిక 245
పేజీలు 6 ... వెల 0-1-6
హైద్రాబాద్ ... ఆదివారం
14 — 10 — 1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 Reg H 4

గోలకొండ పత్రిక

100313

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

కుష్ఠు & బొల్లి
సకల నవామేహ, చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స మా అత్యద్భుత కుష్ఠుశోధ నివారిణి. ధనికులకు, పేదలకు సమ్య తరగతి వారికి అందుబాటులో వుండేటట్లు తయారు చేయబడినవి.
రెడ్డి అండ్ కో.,
(రిజిస్టర్డు) స్థాపితం. 1920.
బ్రాంచి ఆఫీసు:- 3550, కింగ్స్‌వే సికింద్రాబాదు.
H. O. గోపాలపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

పోటీనుండి విరమించుకోవాలని గోపాలరెడ్డికి హైకమాండ్ సలహా

నవంబర్ 1 నుండి ప్రభుత్వశాఖలన్నీ హైద్రాబాద్‌లోనే సెలకొల్పబడుతాయి

అపరిష్కృతంగా మిగిలిన తెలంగాణ కేసుల నిర్వహణకు ప్రత్యేక సంఘ నియామకం

హైద్రాబాద్, అక్టోబర్ 13

ఆంధ్ర, హైద్రాబాదు మంత్రుల రెండు రోజుల సమావేశం నేటి సాయంత్రం ముగిసింది. ఆంధ్ర ప్రదేశ్ నాయకుని ఎన్నిక అనంతరం ఉభయ రాష్ట్రాల మంత్రులు అక్టోబర్ 22 వ తేదీన కర్నూలులో సమావేశం కావాలని నిర్ణయించ బడింది.

ఆంధ్రప్రదేశ్ కానున్న ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నవంబర్ మొదటి తేదీనుండి ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయాలన్నీ హైద్రాబాదులోనే ఉండి పనిచేస్తాయని అన్నారు. కర్నూలులో ఉన్న కార్యాలయాలు అక్టోబర్ 23వ తేదీన మూయబడి! ఇక్కడికి తరలించబడి నవంబరునుండి ఇక్కడ ప్రారంభ మవుతాయని తెలియచేశారు. రెండు ముఖ్య ఇంజనీయర్ల కార్యాలయాలు కర్నూలులోనే ఉంటాయనీ మిగిలిన అధికారులు హైద్రాబాదులోనే ఉండి కార్యములను నిర్వహిస్తారు. మద్రాసులోగల ఆంధ్ర రాష్ట్ర కార్యాలయాలు గుంటూరు, కర్నూలు పట్టణాలకు తరలించబడుతాయి. కాని రెవిన్యూ కార్యాలయం హైద్రాబాదుకు తరలించబడుతుందని అయన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ కానున్న అడ్వొకేట్-జనరల్ శ్రీడి నరసరాజు విలేఖరులతో మాట్లాడుతూ, తెలంగాణలో పరిష్కారంగాని కేసుల పరిష్కారానికి ప్రత్యేక సంఘమొకటి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖలకు డిప్యూటీ కార్యదర్శులను కూడ నియమించడం జరుగుతుందని శ్రీ పుల్లారెడ్డి వివరీకరించారు.

నేటి సమావేశానికి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావు, వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డి, వైద్యశాఖామంత్రి నవాబు మెహిదీ నవాజ్ జంగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు, ఆంధ్ర ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు గారలు హాజరైనారు.

ఆస్ట్రేలియానుండి గొర్రెల దిగుమతి

సిడ్నీ, అక్టో 13

ఆస్ట్రేలియాకు కొన్ని నెలల క్రిందట వచ్చిన హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వోద్యోగి శ్రీ జి. సి. నగి ఈ వారములో యిక్కడినుండి ఇండియాకు బయలుదేరారు.

ఆయన 24 వ పోల్వర్తు జాతి గొర్రెలను కూడా తీసుకొని వెళ్ళుచున్నారు. వీటిలో 81 గొర్రెపిల్లలు 163 ఆడగొర్రెలు- మహమూదుల్లాలో సరహన్‌లోఉన్న గొర్రెల పెంపకం కేంద్రానికి ఇవి సరఫరా చేయబడుతాయి-

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఒక ఉద్యోగి కూడా ఆస్ట్రేలియా గొర్రెలను కొనడానికి ఇటీవల ఇక్కడికి వచ్చారు-

వైరా ప్రాజెక్టు రైతుల ఇబ్బందులు

ముఖ్యమంత్రికి మెమోరాండం

హైద్రాబాద్, అక్టో 13

వైరా ప్రాజెక్టు రైతులపక్షాన శ్రీయుతులు ఎం.లక్ష్మారెడ్డి ఎం-ఎల్-ఎ, బి- యల్లారెడ్డి ఎం.పి, కె- వెంకయ్య ఎం-ఎల్-ఎ, బి- కృష్ణయ్య ఎం-ఎల్-ఎ, కె- ఎల్- నరసింహారావు ఎం-ఎల్-ఎ, బి- వెంకటేశ్వరరావు మధిర తాలూకా రైతుసంఘ కార్యదర్శి, ఈ ప్రాజెక్టురైతులఇబ్బందులగూర్చి ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారికి మెమోరాండం సమర్పించారు-

1923 నుండి 1930 లో రాష్ట్ర ప్రభుత్వం వైరాప్రాజెక్టును నిర్మించినది- దీని నిర్మాణవ్యయం రు. 36 లక్షలు, ప్రతి సంవత్సరం దీని నిర్వహణ కనీసర్లై రు- 17500 ఖర్చుచేయబడుతున్నాయని ఈ మెమోరాండంలో పేర్కొనబడినది- 1943 ఫసలీనుండి దీనిక్రింద పూర్తి ప్రాంతానికి నీరు పదల జరుగుతున్నది- తమ భూమ్కీ భూములను తరిక్రింద మార్చుకొనడంలో రైతులకు తొలుత చాలా కష్టములు కలిగినవి.

రైతులకు సేద్యములో ఎట్టిలాభం కాన్పించలేదు. అధిక నష్టాలు వచ్చినవి- అందువల్ల 1953 నుండి అన్ని కతాబీ బకాయిల మాపుచేయాలని మెమోరాండంలో కోరబడినది. ఇంకా ఇందు రైతుల ఇబ్బందులు ప్రభుత్వం చేయవలసిన సౌకర్యాలు పేర్కొనబడినవి. ముఖ్యమంత్రి ఇందలి అంశాలపరిశీలించుటకు వాగ్దానం చేశారు.

చౌక డ్రైయినేజి పద్ధతి

త్వరలోనే ప్రవేశ పెట్టబడును

హైద్రాబాదు, అక్టోబర్ 13

చౌక రకపుడ్రైయినేజి విధానాన్ని అమలులో పెట్టడానికి ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రణాళికను తయారుచేసింది-

ఈ ప్రణాళిక ఉద్దేశం పేదలైనంత వరకు అధిక సంఖ్యాక ఇండ్లకు మున్సిపల్ అవసరాలకొద్దీ సౌకర్యాలు కలిగిస్తుంది-

ఈ ప్రణాళిక మూడు భాగాలుగా విభజించబడింది- ఎ. బి. సి- భాగాల ప్రకారం వాటికవ్యయం క్రమంగా రు. 196,133,145 గాగలవు-

ఎరుకల సంఘాలు

లీసీకరణకు నిర్ణయం

హైద్రాబాద్, అక్టో 13

ఈ నవంబరునుండి ఆంధ్ర-తెలంగాణాల లీసీకరణతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతున్న సమయంలో ఆంధ్ర రాష్ట్ర ఎరుకల సంఘమునూ హైద్రాబాద్ స్టేట్ ఎరుకల సంఘమునూ కలిపి ఒకే సంస్థగా నిర్వహించుటకు పై సంఘాల ప్రతినిధుల సంయుక్త సమావేశం 4-10-56న హైద్రాబాద్ కర్నూలుగూడ ఎరుకలసంఘ గ్రంథాలయములో హైద్రాబాద్ కేంద్ర సంఘాధ్యక్షులు యస్- సి- హెచ్- మూర్తిరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో నిర్ణయించబడినది.

ఆంధ్రరాష్ట్ర ఎరుకల సంఘం తరుపున 1. అధ్యక్షులు పొన్నానత్య నారాయణ, 2. ప్రధాన కార్యదర్శి రామేశ్వరశాస్త్రి, హైద్రాబాద్ కేంద్రసంఘ ప్రతినిధులుగా 1. అధ్యక్షులు యస్-సి-హెచ్ మూర్తిరావు, 2. కార్యదర్శి పి. గండయ్య, 3 కె. పిచ్చయ్య, 4. ఎ-జె రావు, 5. యస్ నారాయణ, 6. ఆర్. నరసింహం, 7. జగన్నాథ, 8 యస్. గాజయ్య, 9. కె. నరసింహారావు, 10. బి స్వామి, 11. కె. స్వామి, 12 సి. వెంకయ్య పాల్గొనారు.

రాణిగంజ్ బొగ్గు కార్మికులు

సమ్మె విరమణ

కలకత్తా, అక్టోబర్ 13

రాణిగంజ్ యొక్క అయిదు వేల మంది బొగ్గుపనివారలు రేపటినుండి పనిలో ప్రవేశించగలరు. వీరు సెప్టెంబర్ 17వ తేదీనుండి సమ్మెను జరుపుతూ ఉండిరి.

కాలరీమజ్దూర్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవకీనందన్ పర్వతువెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి-సి- రాయ్ మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా ఈ సమ్మె విరమణ జరుగుతున్నది.

ఆంధ్ర ప్రభుత్వం- హరిజన మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న హైద్రాబాదుకు వచ్చారు.

యమునానది వరదలు

న్యూఢిల్లీ, అక్టో 13

యమునానది నీటిమట్టం నేటి ఉదయంకూడ ప్రమాదాన్ని సూచించేస్థాయిలో ప్రవహించుచుండి. పాతనగరంలోని కాల ప్రాంతాలలో వరద నీరు ప్రవేశించినది. సైనికులు పడవలు యిరువైపుల గ్రామాలన్ని కాళీ చేయిస్తున్నారు సుమారు 12 గ్రామాలు యిబ్బందిలో పడినవి.

తమ పశువులతోబాటు 10,000 మంది రైతులు తరలిస్తారు.

యమునానదికి రెండువైపులగల మూడు ప్రధానకట్టలవద్దనూ వరద ప్రమాదంతగ్గేవరకూ కాపలాఉంచాలని నదీతీరప్రజలకు జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో నిర్ణయించబడింది

సైనికులు ఈవరదల సందర్భంలో చాల సహాయపడుతున్నారు.

అధికవర్షాలవలన ఈ వరదలు తీవ్రరూపం దాల్చినవి.

పట్టుపరిశ్రమాభివృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబరు 13

ద్వితీయ ప్రణాళికా కాలంలో పట్టుపరిశ్రమాభివృద్ధికి ఒక సమగ్ర పథకం రూపొందించబడింది. ఈపథకం నిర్వహణకు ప్రణాళికలో ఐదు కోట్లరూపాయలు కేటాయించబడింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సమావేశం

అక్టోబర్ 27వ తేదీ ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ గ్రంథాలయ హాలులో జరుగుతుంది.

సూయజు పరిష్కారానికి షట్కోణాలపై అంగీకారం

శాంతియుత పరిష్కారంపై ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాల ఆశాభావం

విశ్వరాజ్యసమితి, అక్టో 14

ఈజిప్టు, బ్రిటన్, ఫ్రాన్సు దేశాల విదేశాంగ మంత్రులు నిన్న సూయజ్ కాలువ వివాదపరిష్కార నిమిత్తము ఒక కనీస కార్యక్రమాన్ని అనుసరించి సంప్రదింపులు జరుపుటకు అంగీకరించారు. ఈ మూడు దేశాలు అంగీకారానికి వచ్చిన నియమావళిని నిన్న విశ్వరాజ్యసమితి అధ్యక్షుని త్రిసభ్య ప్రతినిధి బృందం శాంతికేయులకు అందించారు-

అధికార ప్రతినిధి పత్రికా విలేఖరులతో ఇలా అన్నారు:

(1) సూయజ్ కాలువ ద్వారా విదక్షణా రహితంగా యే ప్రభుత్వ నౌకలయినా నిరభ్యంతరంగా నౌకాయానం చేయు స్వేచ్ఛను కలిగియుండుట-

(2) ఈజిప్టు సర్వసత్తాక్రతిపత్తి గౌరవింపబడాలి-

(3) సూయజ్ కాలువ వాడకం దారుల రాజ్యాలలో పరస్పరంతన్న వ్యక్తిగత విరోధాలను పురస్కరించుకొని నౌకాయానానికి భంగంకలగకూడదు-

(4) కాలువ ఉపయోగ పన్ను నిర్ణయం కాలువ వాడకందారులు, ఈజిప్టు సమష్టిగా నిర్ణయించుకొనాలి

(5) సూయజ్ కాలువనుస్వాధీనం చేయడానికి అభివృద్ధిపరచడానికి కాలువను ఉపయోగించు రాజ్యాలన్నీ వాడకపు నిష్పత్తి ననుసరించి నిర్ణయించబడాలి-

(6) ఒకవేళ సూయజ్ కాలువ కంపెనికి ఈజిప్టు ప్రభుత్వం కు త్యతగా దా విస్తరిస్తే, అట్టి తగాదా పరిష్కారార్థం ఒక నిష్పాక్షిక సంఘాన్ని నియమించి తద్వారా అందరికీ అంగీకార యోగ్యమగు పరిష్కారం చేయబడ్డాక.

ఇంతకుపూర్వం అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లస్ ప్రకటిస్తూ సూయజ్ సమస్యపై కొన్ని సిద్ధాంతాలలో పాక్షిక అంగీకారం కుదిరిందని వివరీకరించారు- తదంగీకారాన్ననుసరించి ఒకసూయిచాతయారించబడి గత శనివారపు భద్రతా సమితి బహిరంగ సమావేశంలో చదువబడిందనికూడ శ్రీ డల్లస్ ఉద్ఘాటించారు-

బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ ప్రకటనానుసారం సూయజ్ సమస్యపై కొంత అభిప్రాయం కలిగినా ఇంకా కొన్ని అంశాలపై ఈ జిప్టుతో అంగీకారం జరగవలసియే ఉందని అయన అన్నారు-

భద్రతా సంఘ సమావేశం అంతమైనాక శ్రీ సెల్విన్ లాయిడ్, శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లస్ ప్రభృతులు పత్రికాప్రతినిధులతో సంభాషించారు

ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి శ్రీ అలీసాబ్రీ ప్రసంగిస్తూ సూయజ్ సమస్యపై ఇంతవరకూ ఏలాటి అంగీకారానికీ ఎవరూ రావడము జరుగలేదని అన్నారు- ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినోయ్ ప్రసంగిస్తూ సూయజ్ సమస్యపై ఒక అంగీకారానికి రావడానికి సిద్ధాంతరీత్యా ఆరు సూత్రాలపై ఈజిప్టు బ్రిటన్, ఫ్రెంచి ప్రభుత్వాలు అంగీకారానికి వచ్చాయి కాబట్టి యీ సూత్రాలద్వారా అంగీకారం సాధ్యం కావచ్చునని తానాశిస్తున్నానని అన్నారు- సూయజ్ సమస్య పరిష్కారార్థం సిద్ధాంతరీత్యా ఆరు సూత్రాలను అంగీకరించినా అనుబంధాలు సూత్రం 18 రాజ్యాంగ లాడక్‌లో సమావేశమై తీర్మానించిన అంశాలకన్న భిన్నంగా ఉండకు శ్రీ పినోయ్ ఉద్ఘాటించారు-

గమనిక

విజయదశమి వారంగా నేడు మా కార్యాలయానికి సెలవు, కావున రేపటిపత్రిక నెలువడదు.
గో. ప. మే.

శ్రీ ధేబర్‌తో శ్రీ నీలం సంజీవరెడ్డి చర్చలు

ఎన్నికను పర్యవేక్షించడానికి శ్రీమన్నరాయణ నియామకం

న్యూఢిల్లీ, అక్టో 13

హాయిదరాబాదునుండి నేడు విమానంలో ఢిల్లీచేరుకొన్న ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత రెండురోజులుగా అస్వస్థతగానున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు-ఎన్- ధేబర్‌నుకలిసి 90 నిముషాలపాటు ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వసమస్యను చర్చించినట్లు తెలుస్తున్నది.

కర్నూలులో అక్టోబర్ 21వ తేదీన జరుగనున్న కాంగ్రెసు శాసనసభ పార్టీనాయకుని ఎన్నికను పర్యవేక్షించడానికి కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీమన్నారాయణను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు-ఎన్- ధేబర్ నియమించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నీలం సంజీవరెడ్డి రేపు కర్నూలుకు బయలుదేరుతున్నారు

శ్రీ ధేబర్ ఆంధ్రప్రదేశ్ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగాజరిగేటట్లు తన ప్రయత్నాలనుకొనసాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఢిల్లీకి ప్రయాణం

హైద్రాబాద్, అక్టో 13

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్, హోం మంత్రి పండిట్ పంత్ తదితర అధిష్ఠానవర్గ సభ్యులతో కలుసుకొనే నిమిత్తం విమానంలో నేటిఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఆంధ్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ గౌతులచ్చన్న కూడ అదే విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

వేగంపేట విమానాశ్రయంలో తెలంగాణ ఎం. ఎల్. ఏ లతో సభా అయనను బలపరిచేవారు శ్రీ సంజీవరెడ్డికి ఘనమైన వీడ్కోలుయిచ్చారు. అనేక మంది అయనకు పూలమాలలు వేశారు. (ఎ. ఎన్. ఎస్)

బూర్గులకు గవర్నర్‌గిరి?

హైద్రాబాద్, అక్టో 13

హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు నవంబర్ 1 నుండి ఒక రాష్ట్రానికి గవర్నర్ కాగలరని ఢిల్లీనుండివచ్చిన వార్తలు నూతిన్నవి. వివిధ రాష్ట్రాల నూతన గవర్నర్లనునియమిస్తూ వచ్చే వారం ప్రకటన వెలువడగలదని ఆశించబడుతున్నది.

(యం. పి. ఐ)

లే 15-10-56, సోమవారం ఉదయం గం॥ 10-30 లకు శ్రీష్టి సుబ్బారావు, ఎం. ఏ., గారి అధ్యక్షతన గౌ॥ ముఖ్యమంత్రి డా॥ బి. రామకృష్ణారావుగారిచే బొల్లారం గంగపుత్ర సంఘ నూతన భవన (93, చింతల బజారు, బొల్లారం) ప్రవేశమహోత్సవము జరుపబడును.

సంజీవరెడ్డి రాకుండా చేయడానికి రంగావర్గంవారి విఫల యత్నాలు

లచ్చన్న ఢిల్లీప్రయాణంలోని ఆంతర్యం

ఏకగ్రీవంగా ఎన్నిక జరగడానికి శ్రీ రంగా రెడ్డి ప్రభృతుల కృషి

(మా ప్రత్యేక విలేఖరి)

హైద్రాబాద్, అక్టోబర్ 13

తెలంగాణా కాంగ్రెసు శాసన సభ్యులు 50 మందిలో 40 మంది శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని బలపరచుటలో శ్రీ గోపాలరెడ్డిని పోటీకి నిల్పిన రంగా వర్గంవారు గంగ వెర్రులెత్తి పోతున్నట్లు తెలియ వస్తున్నది. దీనికి తోడుగా గోరుచుట్టుపై రోకటిపోటు అన్నట్లుగా నాల్గు నెలలు మాత్రమే ముఖ్య మంత్రిగా వుండాలని ప్రయత్నించే శ్రీ గోపాలరెడ్డికి కేంద్ర కాంగ్రెసువారు మద్దతుగా లేరని తెలియవస్తున్నది.

పోటీకి నాయకుని యెన్నిక జరిపించుటకు కేంద్రంవారు సిద్ధంగా లేరని యెన్నడో స్పష్టమైంది. అంతే గాక భవిష్యత్తుపై దృష్టి మాని నాల్గు నెలలుండే వ్యక్తికానున్న యెన్నికలలో పార్టీని బలపరచే ప్రయత్నం చేయకపోవచ్చును. అందుచే నాల్గు నెలలతర్వాత గాక యిప్పుడే పోటీ నుండి విరమించుకొనుట కాంగ్రెసు సంస్థకు శ్రేయస్కరమని కేంద్రం వారు సలహా యిచ్చినట్లు తెలియ వస్తున్నది.

ఈ అభిప్రాయాలతోనే రంగారావు శిష్యులు ప్లేటుమార్చుకొని శాసన శాస్త్రాలిక సరత లేకుండానే శ్రీ గోపాలరెడ్డిని బలపర్చగలమని గతరాత్రి ఢిల్లీకి తెలియచేశారట. కాని ఆ మంత్రం పారలేదు. అప్పుడు వారు మరోఅడుగు ముందుకువేసి శ్రీ బూర్గులరామకృష్ణారావుగారిని సమీపించి దాసోహం అన్నారట. అయితే వారుకూడా స్పష్టంగా జవాబు చెప్పకపోవడం వలన యీ ఉదయం శ్రీ లచ్చన్న ఢిల్లీ ప్రయాణమైంది.

ఏమైనా సరే శ్రీ సంజీవరెడ్డి రాకుండా చేయాలని కాంగ్రెసులో ప్రయత్నం. ఈప్రయత్నాలన్నీ శ్రీ సంజీవరెడ్డిబలాన్ని దినదినం అధికం చేస్తున్నాయి. ఆంధ్రలో ప్రారంభించిన సంతకాల ఉద్యమం ఎదురు తిరిగిన సంతకాల ఉద్యమం ఎదురు తిరిగింది. తెలంగాణాలో కాలేపెట్టిన పుట్టీతుట్టకముందే దానికి అడ్డుగడ కట్టింది. ఇదంతా గమనిస్తూ వున్న కాంగ్రెసు సభ్యులు మొదటినుండి శ్రీ సంజీవరెడ్డికే మొగ్గుట కాయె. కాని వారి విజయాన్ని అడ్డుకుంటే తమతో కానపని అని గుర్తించుకొన్న కొందరు మంత్రి పదవులు తమ పదవులను కాపాడుకొనే ప్రయత్నంలోనివున్నట్లు తెలుస్తున్నారు. అంటే వారికి తమపదవులే ప్రధానమనిపిస్తున్నట్టు మారుతుంది. ఆ ప్రయత్నాలు సాగకపోతే వారు పట్టీకొట్టక తప్పదేమో! ఇప్పటికైనా వారు తమ విధానాలు మార్చుకుంటే కొన్ని అనర్థాలే కృషవచ్చునని వినవస్తున్నది.

సామరస్యానికి రంగారెడ్డిగారి కృషి

అసోసియేటెడ్ వార్తాసంస్థ విలేఖరి ఈ విషయమై యిలా వ్రాస్తున్నాడు: "ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుని ఎన్నికలోజరుగు సమావేశంలోనికి పోటీదారులు శ్రీ బెజవాడగోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డిగారలను బలపరిచే వారు తమతమ అభ్యర్థులకు తీవ్ర ప్రచారం కావిస్తున్నారు. ఆంధ్ర, తెలంగాణ కాంగ్రెసు శాసన సభ్యులలో విస్తృతప్రచారోద్యమం సాగింపబడుతున్నది.

తెలంగాణ, ఆంధ్ర నాయకులలో కొందరు ఏకగ్రీవంగానాయకుని ఎన్నికను జరిపించడానికి ప్రయత్నిస్తున్నారు. అందు ముఖ్యంగా హయిద్రాబాద్ రెవిన్యూమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు పోటీదారులిరువురి మధ్యా సామరస్యాన్ని సాధించి ఏకగ్రీవ ఎన్నికను జరిపించడానికి కృషిచేస్తున్నారు.

అర్ధరాత్రివరకూ చర్చలు

యం. పి. ఐ. విలేఖరి యిలా వ్రాస్తున్నాడు: శ్రీ గోపాలరెడ్డి, సంజీవరెడ్డి గారలమధ్య రాజీనామాపర్వ నాయకత్వానికి పోటీలేకుండాచేయడానికి ప్రయత్నాలు నేటి రాత్రి చాల ప్రొద్దుపోయేవరకూ జరిగినవి. నేటిరాత్రియే కర్నూలుకు బయలుదేరవలసియున్న ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, యితర మంత్రులు శ్రీ కళా వెంకటరావు, కల్లూరి చంద్రమౌళి, కందులఓబులరెడ్డి గారలు

(రేవ పేజీ చూడుడు)

జిల్లా కేంద్రాలలోకూడ రాష్ట్రావతరణ వేడుకలు

నవంబర్ 1ఉదయం 10గంటలకు మంత్రుల ప్రమాణ స్వీకారం; సాయంత్రం సభ

హైద్రాబాద్, అక్టోబర్ 13

భారత ప్రధాని నెహ్రూ నవంబర్ 1 వ తేదీన 'ఆంధ్ర ప్రదేశ్'కు ప్రారంభోత్సవం చేసే సందర్భంలో హైద్రాబాదులోనే గాక నూతన రాష్ట్రంలోని 20 జిల్లాల కేంద్రాలలోనూ అధికారికంగా ఉత్సవాలు జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్ నూతనమంత్రివర్గం ఉదయం 10 11గంటలమధ్యప్రమాణ స్వీకారం చేస్తుందని శాస్త్రీయ కార్యక్రమంలో పేర్కొనబడింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఉదయం 8-30 గంటలకు పరేడ్‌జరగడంతో అధికార కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రధానినెహ్రూ సైనిక వందనాన్ని స్వీకరిస్తారు. పతేమైదాన్‌లో సాయంత్రం బహిరంగ సభ జరుగుతుంది. ప్రధాని నెహ్రూ అందు ప్రసంగిస్తారు. ఆ తరువాత ప్రభుత్వ విందు, విశేష కార్యక్రమాలు ఉంటాయి.

ప్రధాని నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధీతో కలసి అక్టోబర్ 31వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేటకు వస్తారు. విమానాశ్రయంలో అధికారికంగా అయనకు స్వాగతమివ్వబడుతుంది. ప్రధానినెహ్రూ నవంబర్ 2 వ తేదీ ఉదయం హైద్రాబాద్‌నుండి అలహాబాదు పరేడ్‌కు కూడ అధికారికంగా విడ్కోలు యివ్వబడుతుంది.

ప్రధాని నెహ్రూ హైద్రాబాద్‌లో ఉండగా కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశంలో కూడ ప్రసంగిస్తారు.

అక్టోబర్ 31వ తేదీ రాత్రి ప్రధాని నెహ్రూ గౌరవార్థం హైద్రాబాద్ ప్రభుత్వం విందు చేస్తుంది నవంబర్ 2వ తేదీ సాయంత్రం బ్లిట్జ్ గార్డెన్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విందు చేస్తుంది. (ఎ. ఎన్. ఎస్)

ఆరిక సంవత్సరం

ఏప్రిల్ నుండి జూలైకి మార్చబడాలని సూచన

హైదరాబాద్, అక్టోబర్ 11

హైదరాబాద్ శాసనసభ నియమించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన నివేదికలో ఆర్థిక సంవత్సరాన్ని ఏప్రిల్ నుండి జూలైకి మార్చాలని సూచించినది.

డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్

జిల్లాలవారు జాగ్రత్త

కొందరు కంటి అద్దముల వ్యాపారస్తులు జిల్లాలలో తాము మా యొక్క ఏజంట్లమని మేనేజరు లేక బంధువులమని మోసముచేయుచున్నారు. కావున వీరినుండి మోసపడకుడు. మీఅమూల్య నేత్రములు వీరి అధీనముచేయకుడు. మీరు ఎవుడైనను హైద్రాబాదుకు వచ్చినపుడు స్వంతము డాక్టర్ లుఖ్మాన్ గారితో సంప్రదించుడు. మా ఎట్టి ఏజంట్లను జిల్లాలలో పంపలేదు.

(మేనేజరు పోరూం
డాక్టర్ లుఖ్మాన్ గారు)

జనతా ఆప్టిషియన్స్

కంటి అద్దముల నిపుణులు
నేత్రచికిత్సకులు న్యూ వసంత బిహార్ లాజ్, ఎదురుగా నిజాం మ్యూజియం రోడ్, హైద్రాబాదు.



4 వ వారం
నవకేతన్ వారి
'ఫన్‌తూష్'

-: తారాగణం :-
శీలారమణి, కె. ఎన్. సింగ్, కుమ్ కుమ్, భగవాన్ సిన్హా.

అశోక్
హైదరాబాద్.

మనోహర్
సికింద్రాబాద్.
జగత్ టాకీస్ విడుదల.
రేపు సా॥ 3-30 గం॥ మాట్నీ
Trupix

దుర్ముఖి సం॥ ఆశ్వయుజ శు॥ ౧౦
రా. 6-17 త్రయ. ✱ 9 9
మ. 1-35 మొ; 3-22 వరకు.
పంచాంగ దర్పణ శమీపూజ
రాజ్యాం కట్టాభిషేకః
అక్టోబర్ 15 శు॥ విశాఖ శోడశి సోమవారం రా. 8-15 ని॥ శు. 11-46 రా. వ. 7-37 మొ; 9-22 వరకు.
సర్వేషాం విజయాశీః.

స్వాభావికం

సాధకుడు అప్పుడప్పుడు అలసి, ఎందాక ప్రభూ! ఈ తపస్సు అని పల్కువలెనని పిస్తుంది. అక్కడనిగ్రహమవసరము. తపము, సంయమము స్వాభావికమయ్యేవరకు వాటి అభ్యాసం కావలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 14
ఆదివారము

శాసన సభ తుది సమావేశము

హైద్రాబాదు శాసనసభ యొక్క తుది సమావేశము సమాప్తమైనది. జనరల్ యెన్నికలకు కొన్ని నెలలు ముందుగానే, రాష్ట్రీ పునర్విభజన కారణముగా ప్రస్తుత శాసనసభ అస్తిత్వము నుగిసి సభ్యులు ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల శాసనసభలకు తమ తమ నియోజకవర్గాలను అనుసరించి వెళ్ళుచున్నారు. ఈ విధమైన వీడ్కోలు సందర్భమున కొంత దుఃఖము కలుగుట సహజము. అయితే యీ విషయమై యెక్కువగా బాధపడవలసిన దేమియును లేదు. కొన్ని చారిత్రక సంఘటనల వలన రెండు నూర్ల సంవత్సరాల క్రింద, యీ మూడు భాషా ప్రాంతాల వారు హైద్రాబాదు రాష్ట్రములోనికి వచ్చుట జరిగినట్లే మరి కొన్ని సంఘటనలవలన యీ మూడు ప్రాంతాలవారు తమ తమ భాషా ప్రయుక్త రాష్ట్రాలకు వెళ్ళుట జరుగుచున్నది. అంతేకాక రాష్ట్రాలు భిన్నమైనంతమాత్రాన హృదయాలు దూరము కావలసిన అవసరము లేదు. ఈ రాష్ట్రాలు అన్నియును భారతదేశములో అంతర్గతమైనవి. అన్ని రాష్ట్రాలకు ఒకే కేంద్ర ప్రభుత్వము కలదు. అన్ని రాష్ట్రాలకు భారతజాతీయత, భారత పౌరస్వత్వము, నవభారత నిర్మాణ కర్తవ్యము మొదలైన అనేక బాధ్యతలు, హక్కులు సమానమైనవిగా నున్నవి. చరిత్ర, సంస్కృతి, భవిష్యత్తు అన్నియును భారతీయ పౌరులమధ్య వారు యే రాష్ట్రములో నున్నప్పటికిని యెడబాని బంధములుగా ఒప్పుచున్నవి. రాష్ట్రాల సరిహద్దులు ప్రధానమైనవి కావు భారత జాతీయత, భారత పౌరస్వత్వము, భారతదేశ సౌభాగ్యము మనయందరికి ప్రధానమైనవి.

హైద్రాబాదు ప్రస్తుత శాసనసభ యోజనులైన వోట్లద్వారా భారత రాజ్యాంగమునకు అనుగుణముగా యెన్నుకోబడినది. హైద్రాబాదు రాష్ట్రానికి యీ విధమైన శాసనసభలలో ఇదియే మొట్టమొదటిది. ఇక ముందు హైద్రాబాదు రాష్ట్ర అస్తిత్వముండదు. కావున ఇదియే తుట్టతుది శాసనసభకూడ. పోలీసుచర్యకు పూర్వము హైద్రాబాదులో శాసనసభలయే ర్పాటు ఉండెను. కాని ఆ శాసనసభలు ప్రత్యేకమైనవి. వాని నిర్మాణము ప్రత్యేకమైనది. ప్రజలకు ప్రాతినిధ్యము వహించునట్టి శాసనసభలు అవి కావు. మన రాష్ట్రమునందు మొట్టమొదటి బాధ్యతాయుత పరిపాలనను మన ప్రస్తుత శాసనసభ నెలకొల్పినది. అందుచేత యీ శాసనసభకు ఒక విలక్షణమైన వ్యక్తిత్వము కలదు.

గడచిన నాలుగు సంవత్సరాలకుపైగా యీ శాసనసభ మన రాష్ట్రమున పని జేసియున్నది. ఈ నాలుగు సంవత్సరాల కార్యక్రమమును గమనించినపుడు ఇది మొట్టమొదటిసారి శాసనసభయైనప్పటికిని ప్రజాస్వామిక సూత్రాలకు, సాంప్రదాయాలకు అనుగుణముగా సభ్యులు తమ బాధ్యతలను చాలమట్టుకు నిర్వహించినారని చెప్పవచ్చును. ఈ శాసనసభ అనేక ముఖ్యమైన చట్టములను ఆమోదించి యున్నది. ఈ చట్టాలు హైద్రాబాదులో నివసించు గోలకొండవారిని గాపాడినవి. ఇందుకు శాసనసభ్యులను మనము అభినందించవలసియున్నది.

నవంబర్ తరువాత ప్రస్తుత శాసనసభ్యులు మూడు రాష్ట్రాల శాసనసభలలో తమ నియోజకవర్గాల ప్రాంతమునను సరించి పంపకము చేయబడుచున్నారు. అందువలన వారు ఆంధ్ర ప్రదేశ్, బొంబాయి, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్ళి, జనరల్ యెన్నికలు జరుగువరకు ఆ రాష్ట్రాల శాసనసభలలో (కొన్ని నెలల పాటు పనిచేయగలరు) విశాలమైన యీ నూతన రాష్ట్రాలలో శాసనసభ్యుల బాధ్యతలుకూడ విశాలముకాగలవు. ఆ బాధ్యతలను పూర్వము వలెనే వీరు నెరవేర్చి ప్రపంచములో పెద్ద ప్రజాస్వామిక దేశాలలో ముఖ్యమైనదిగా భావించబడుచున్న భారతదేశమునందు సుస్థిర ప్రజాస్వామిక పరిపాలనకు గట్టి పునాదులను వేయగలరని ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ

ఈనెల మూడవ వారంలో ప్రారంభోత్సవం

వరంగల్, అక్టో 13

ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీకి ప్రారంభోత్సవం ఈనెల చివరి వారంలో వరంగల్‌లో జరుగనుంది. ఆచార్య జె-బి- కృపలాని, సుచేతా కృపలాని, అశోక్ మెహతా, జె.పి. కౌశల్, ఎన్-ఎం- జోషి గారలకు ఆహ్వానాలు పంపబడినవి. దీనికి 400 మంది డెలిగేట్లు హాజరుకాగలరని ఆశింపబడుచున్నది.

గ్రామపరిపాలన పునర్ నిర్మాణ అవశ్యకత

మాలీపటేల్ పదవిని రద్దుచేయాలని అసెంబ్లీ అంచనాల కమిటీ సిఫారసు

హైద్రాబాద్, అక్టోబర్ 13

హైద్రాబాదు రాష్ట్రంలో గ్రామపరిపాలన పటిష్ఠంగా లేదని ప్రజాస్వామిక ప్రయోజనాలకు అనుగుణంగా దీనిని పునర్ నిర్మించవలసిన అవసరంగలదని హైద్రాబాదు శాసనసభ అంచనా కమిటీ తన మూడవ రిపోర్టులో పేర్కొన్నది గ్రామాల అభివృద్ధికై సరియైన ప్లానింగ్ అవసరమని కూడా ఇందు సూచింపబడినది. ఈ కమిటీకి ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షుడు. గ్రామపరిపాలనాపునర్ నిర్మాణానికై ఈదిగువ సిఫారసులు చేసినది:-

గ్రామాలలో పటేల్ వారీ వద్దకుల తీసివేయాలి, గ్రామ పరిపాలనను సమైక్యపరచాలి. మాలీపటేల్ ఉద్యోగం అనవసరమైనది. ఈ పటేల్‌ను రద్దుచేయడంవల్ల ప్రభుత్వానికి ఏటా రు. 8.7 లక్షలు మిగులగలవు.

గుమాస్తాలను పెట్టి పని నడిపే పట్వారీలకు గడచిన మూడు సంవత్సరాలనుండి ఈవిధంగా చేస్తున్న ఎడల వారి కడుపుల ఉపకారవేతనముల క్రిందికి మార్చాలి. పట్వారీపనిచేయుటకై విడవతరగతి చదివిఉండటం చాలు అంతకన్నా ఎక్కువయోగ్యత అనవసరం అయితే వీరు ట్రయినింగ్ పొంది ఉండాలి. వేతనము రు. 42 నుండి 54 గేడుపై నియమింపబడవలెను. ప్రతిజిల్లాలో పట్వారీపతకాలు రద్దుచేసి శిక్షణ పొందినవారిని నియమింపవలెను-

జిల్లా ఒక్కంటికి శిక్షణపొందిన పట్వారీల 75 నుండి 150 వరకు నిర్ధం చేయవలెను.

పోలీస్ పటేల్ క్రింద ఒకటికన్నా ఎక్కువ ఉద్యోగులుండరాదు. గ్రామాధికారుల జతన్‌వారీ విధానాన్ని రద్దుచేయడానికై అవసరమైన సవరణలు చేయవలెను. గ్రామపంచాయతీల సమర్థంగా ఉన్నస్థలాలలో మొదలు ఈప్రయోగాన్ని చేయవలెను. వీనికి గ్రామశాంతి భద్రతలు భూమిశిస్తు వసూలు వసూల అప్పగింపవలెను.

కస్తూరిబాగాంధి ట్రస్టు అధ్యక్ష కార్యదర్శుల రాక

హైద్రాబాద్, అక్టోబర్ 13

కస్తూరిబా గాంధి జాతీయస్మారకనిధి ట్రస్టు చైర్మన్ శ్రీమతి ప్రమీలా, వి. కార్‌సె ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సుశీలా పై బెంగుళూరునుండి ఇక్కడికి 16 వ తేదీన వస్తున్నారు.

శ్రీమతి ప్రమీల వచ్చినరోజు సాయంత్రం కస్తూరిబాశిక్షణవిద్యాలయమున లెక్చరర్ హోలుకు ప్రారంభోత్సవం చేయగలరు.

ప్రాంతీయ కార్యాలయాల తరలింపు

హైద్రాబాద్, అక్టో 12

రాష్ట్రాల పునర్ నిర్మాణ సందర్భంలో తెలంగాణా మరాట్వాడా కర్ణాటక ప్రాంతీయ కార్యాలయాలను హైద్రాబాద్ నగరం నుండి ఆయా ప్రాంతాలకుమార్చుటకు రాష్ట్రప్రభుత్వానికి రు- 20 వేల ఖర్చయినది.

జీవిత భీమా వ్యాపారం

ఫీల్డు వర్కర్ల సంఘం

హైదరాబాద్, అక్టో 13

జీవితభీమా వ్యాపారంలో పథకాలపై పనిచేసే ఫీల్డు వర్కర్ల సంఘం (హయిద్రాబాద్ డివిజన్) ప్రారంభ సమావేశం అక్టోబర్ 10వ తేదీన సుల్తాన్ బజార్‌లో జరిగినప్పుడు అధ్యక్షుడుగా టి. వి. ఎస్. మన్యం కార్యదర్శిగా ఎ. కె- గుప్తా ఎన్నికయినారు.

ఫీల్డువర్కర్ల ఉద్యోగ పరిస్థితులు ఈ సమావేశములో సమీక్షింపబడినవి భీమా వ్యాపారాన్ని జాతీయం చేసిన మీదట ఉత్పన్నమైన ఇబ్బందుల గూర్చి అధికారులకు నివేదించడానికి ఇద్దరుసభ్యుల కమిటి ఏర్పరచబడినది.

సుల్తానాబాద్ తాలూకాలో రైతుల కడగండ్లు

పంటలు చెడిపోయిన వారికి శిస్తు మాఫీఇవ్వాలి

పెద్దపల్లి, అక్టో 13

కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ తాలూకాలో ఈ సంవత్సరం వర్షఋతువు ప్రారంభానికి ముందు అకాలవర్షాలు కురిసినవి- తీరా సమయానికి రోహిణి, మృగశిర కార్తెలయందు వర్షాలు కురవనందున నెల రోజుల తర్వాత ఆరుద్రలో మొక్కజొన్న, పచ్చజొన్న, పెసర, పేరుసెనగ మొదలయిన పుంజానపిత్తనాలు వేయుట జరిగినది.

ఆర్ద్రా కార్తెలో ప్రారంభమయిన వర్షాలు అధికంగా కురవడంవల్ల పైర్లు జాలుపట్టి చాలవరకు దెబ్బతిన్నవి. ఆ తరువాత వరి పైరులకు తెగుళ్ళు (రాగిగొట్టాలు, ఎర్రబొమ్మడి, గంధకుడి మొదలగునవి) పుట్టి చాలావరకు చెడిపోయినవి. ప్రస్తుతం వారం పదిరోజులనుండి కురియుచున్న అధిక వర్షాలవలన మిగిలియున్న పుంజానపైరులు దెబ్బతింటున్నవి. పేరుసెనగ కాయకు కొత్తతెళ్ళు పుట్టి మొలకవేస్తున్నవి. కంది జొన్నకు ముల్లు పెరుగుతున్నది. కాటుకపట్టుతున్నది లోబియా పెద్దవరి నన్నవరి తదితర వరిపైరు పొట్టపగిలి పూపురాలిపోతున్నది కొన్నిచోట్ల పొట్టపగిలి పోతున్నది కూడా. బొగాయత్ (మిరప తోటలు, పొగాకు తోటలు) జాలుపట్టి ఎర్రబడుతున్నవి. ఈ అతివృష్టి అనావృష్టుల వలన కంపెలలో బందరాయి తదితర భూములలో సరిగా గడ్డిమొలవక పశువులమేతకు ఇబ్బందికలుగుతున్నది. వర్షాలాలము ప్రారంభంనుండి ఇప్పటివరకుఒక్కడక్కగా కొన్నిపశువులుకూడానుండెడివి పశువులవల్ల గాళ్ళు మొదలగు వ్యాధులవలన చనిపోయినవి.

ఈ పరిస్థితులను గమనించి ప్రభుత్వము రైతులకు శిస్తు రెమిషన్ ఇచ్చి అవసరమయిన విధంగా సహాయపడవలెనని తాలూకా రైతుసంఘ కార్యకర్తలు విజ్ఞప్తిచేస్తున్నారు.

తాటిబెల్లం పరిశ్రమ

అభివృద్ధి కార్యక్రమానికి కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టో 13

వర్తమాన ఆర్థికసంవత్సరం తాటిబెల్లం పరిశ్రమను అభివృద్ధిపరచు కార్యక్రమాన్ని భారతప్రభుత్వము ఆమోదించింది-

ఈ కార్యక్రమాన్ని అఖిలభారత ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డు అమలు పరుస్తుంది- భారతీయతాటి బెల్లం శిల్పభవన్ అధ్యర్యాన బెల్లం ఉత్పత్తిలో శిక్షణసాంకేతికసంబంధమైన సలహాలిస్తుంది- ఈ బెల్లం తయారు చేయుటను ప్రచరించుట, శిక్షణయిచ్చుటలో మరికొన్ని ఈ పరిశ్రమకు చెందిన సంస్థలు తోడ్పడగలవు-

అఖిల భారత ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డుకు కేంద్ర ఉత్పత్తి మంత్రాంగం రు. 1902300 లను గ్రాంటుగాను, రు- 712 వేలు అప్పుగాను మంజూరుచేసింది.

ఈ కార్యక్రమాన్ని అనుసరించి 30 శిక్షణ యూనిట్లు 10 శీతారక యూనిట్లు 50ఉత్పత్తి యూనిట్లు వివిధ స్థానాలలో యేర్పరచబడగలవు.

మాయమైన అమెరికా సైనిక విమానం

లండన్, అక్టోబర్ 11

యార్కషైరోమ్మిది మంది ప్రయాణీకులతో బయలుదేరిన అమెరికా మిలటరీవిమానం ఒకటి యీరోజుదయం ఏమైందో తెలియడంలేదు.

నిన్న జి. ఎం-టి- 18-30 లకు నార్త్ సీలోని లేకెన్ హీత్ నుండి బయలుదేరిన యీ విమానం 00.26 లకు అజోర్స్ చేరాల్సిఉంది- ఈవిమానంలోఉన్నవారిలోఎందరుసైనికులేనట.

బిదరిచేతివనివస్తువుల ప్రదర్శనశాల

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టో 13

బిదరినగిషి సహకార ప్రదర్శనశాలకు నాంపల్లి రోడ్డులో ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేడు ప్రారంభోత్సవం చేశారు. బిదరి పరిశ్రమ బహమని రాజుల కాలంనాటిది. రాష్ట్ర వాణిజ్య పరిశ్రమలశాఖ దీనికి ఆర్థికసహాయంచేస్తూ కళాకారులను సహకార ప్రాతిపదికపై సంఘటితంచేస్తూపతనావస్థలో ఉన్న ఈ పరిశ్రమను పునరుజ్జీవింప చేసినది బిదరి నగిషిగల వస్తుసామగ్రిచే విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు నేడు అలంకరింపబడి ఈవస్తువులకు పరిశ్రమకు విశేష ఖ్యాతి వచ్చినది. ఈ పరిశ్రమకు కేంద్రమైన బిదర్ రాష్ట్రాల పునర్ నిర్మాణ ఫలితంగా మైసూర్ రాష్ట్రానికి పోతున్నది.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ఈ సందర్భంలో మాట్లాడుతూ 50 నుండి 150 మందివరకు బిదరి కళాకారుల హైద్రాబాద్‌కు తెచ్చుకొన్నంత మాత్రాన మైసూర్‌కు వెడుతున్న బిదర్‌కుగాని లేక ఈ పరిశ్రమకుగాని నష్టం వాటిల్లబోదని భారత దేశపు ఇతర ప్రాంతాలలోను విదేశాలలోను ఈ వస్తువులకు గల గిరాకీ పెరగుతుండటంవల్ల ఈ పరిశ్రమ సహకార సంఘాలు ఇక్కడ విస్తరించబడినవని అన్నారు- ఈ పరిశ్రమ పేరు ప్రఖ్యాతులు ఈ నరహద్దుల దాటిపోయినవి. ఇప్పటివలెనే ఇకముందుగూడా ఈ పరిశ్రమకు చెందిన కళాకారులకు అన్ని సౌకర్యాలు ఇవ్వబడుతూ ఉండగలవు, అని మాత్రం తగ్గింపబడవు

కళాకారులను ఉద్దేశిస్తూ కొత్త కొత్త డిజైన్లను కొనుగోలుదారుల అభిరుచులబట్టి సిద్ధంచేస్తుండాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం గూడా ఈ విషయమై తగునహాయం చేయగలదని తెలిపారు.

రాష్ట్ర చేతివనులబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి పద్మజానాయుడు కుటీర పరిశ్రమల అభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని ఈ మరి పరిశ్రమలలో క్రొత్త జీవనాన్ని ప్రవేశపెట్టారని రావుగారు అన్నారు త్వరలో హైద్రాబాద్‌కు శ్రీమతి నాయుడుగారు వచ్చి వెళ్ళుతున్నారని భారత ప్రభుత్వం కింద పదైనా ఉద్యోగం స్వీకరించినది లేనిది స్పష్టం కాలేదని అన్నారు.

ముఖ్యమంత్రిని 'జనార్దన్ రావు దేశాయి ఆహ్వానించారు. సహకార సంస్థల పక్షాన ఒక సన్మాన పత్రం ఈ సందర్భంలో సమర్పింపబడినది. దీనికి ఆర్థికమంత్రి వినాయకరావు కొరాట్కర్ హాజరయినారు

అఖిల హైద్రాబాద్ ఆయుర్వేద సంఘం

హైదరాబాద్, అక్టో 12

అఖిల హైదరాబాద ఆయుర్వేద సంఘం ఆరవ వార్షికోత్సవముగడచిన 10వ తేదీన శ్రీ పసమాల హరీనారాయణదాస్‌గారి అధ్యక్షతన జరిగెను. కార్యదర్శి ఆరవ వార్షిక నివేదిక విపి. చిరి. తర్వాత వివిధ ప్రాంతాల వైద్య ప్రముఖులు ఉపన్యసించిరి. అనంతరము సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొనైనది. వైద్యరత్న పి. దామోదరాచార్యులు, మూడువందల వైద్యప్రముఖులు శాఖలనుండి హాజరైరి. ఈదిగువ పేర్కొనినవారు ఎన్నుకోబడిరి-

వైద్యాను వైద్య హకీం నారాయణదాసు (అధ్యక్షులు), హకీం హబీబ్ నయ్యాను యూసుఫు (ఉపాధ్యక్షులు), పండిత వెంకటాచార్యులు (ఉపాధ్యక్షులు), వైద్యకేసరి హకీం పరాంకుశదాసు (ప్రధాన కార్యదర్శి), వైద్య వి. గోపాల్ రావు (కార్యదర్శి), వైద్య వి- సదాన దం (కార్యదర్శి) వర్కింగ్ కమిటీలో ప్రతిశాఖ అధ్యక్షులు కార్యదర్శిగార్లను సభ్యులుగా నియమించుటకు సభవారు తీర్మానించిరి-

కార్యదర్శి కృతజ్ఞతతో సభ ఏడు గంటలకు ముగిసెను- అదేరోజు హకీంనారాయణ దాసుగారి జన్మదినోత్సవము అఖిల హైదరాబాద ఆయుర్వేద సంఘ పక్షమున జరుపబడినది- స్టేట్ హయిద్రాబాద్ వైద్యులేగాక వైద్యేతరులు గూడ దాదాపు వెయ్యిమంది పాల్గొనిరి- వైద్యులు వైద్యేతరులు శ్రీవారికి బహుమతుల నొసగిరి- విందు అనంతరము సంగీతసభ గంభీరంగా జరిగెను-

డబ్బు మిగల్చటానికి
ప్రతీది
ఇంటివద్దనే
కుట్టండి



ఉషా
కుట్టు యంత్రము
తయారు చేయు వారు
ది జై ఇంజనీరింగ్ వర్క్స్
కలకత్తా
హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు
నాథూ లాల్ జీ
రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ (ఫోన్ 6415)
గం॥ ఘాంద్రి హైదరాబాదు-ద (ఫోన్: 5118)
ప్రతి ముఖ్యపట్టణము, జిల్లాలో ఏజంట్లు

నేటి రాత్రి నేటి రాత్రి
హైద్రాబాద్ రాష్ట్రములో ఇటువంటిది ప్రథమప్రదర్శనము
గొప్ప వినోదకరమైనది.
చౌ చౌ ప్రదర్శనము
నేడు మాత్రమే సా॥ 6-30, 9-30 గం॥

ప్రఖ్యాతిగాంచిన ఫిలిమ్ స్టార్లు వారి యొక్క మాధుర్యమైన పాటలతోను, మనోహరమైన నృత్యములతోను మిమ్మలను ఆనందపరచెదరు.

* ఫిల్మ్‌తారలు: కుంకుం ముబారక్ బేగం, (ప్లేబ్యాక్ గాయకురాలు)
* హీరాసావంత్ రీటా
* శీలాకాశ్మీరి సాదత్ మ్యూజిక్ డైరెక్టర్,
* ముక్రి మేక్
* టున్‌టన్.

ప్రేక్షకులను ఆనందపరచెదరు.

గాంధిభవన్ ఆడిటోరియం

గాంధిభవన్, ముకర్రంజాహీరోడ్, హైద్రాబాద్- (ద)
రేట్ల వివరములు:-
రు. 10-/; రు. 6/-; రు. 3/-; రు. 1/8/-
S S.

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.
(స్థాపితము: 1908)

అధికారమివ్వబడిన పెట్టుబడి...	రు. 2,40,00,000.
జారీచేయబడి చందాచేయబడిన పెట్టుబడి	రు. 2,00,00,000.
పిలువబడి, చెల్లించబడిన పెట్టుబడి	రు. 1,00,00,000.
రిజర్వు నిధులు	రు. 1,28,00,000.

ప్రధాన కార్యాలయము:- బరోడా

హైద్రాబాదు-(ద) బ్రాంచి: దేవకమహల్, సుల్తాన్‌బజార్.
సికింద్రాబాదు-(ద) బ్రాంచి: 49, మహాత్మాగాంధిరోడ్.

సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్‌పై సంవత్సరమునకు 2% వడ్డీ ఇవ్వబడును.

స్టెర్లింగ్ అండ్ డాలర్ ప్రయాణీకుల చెక్కులు అమ్మబడును.

అంగీకరింపబడిన ఖాతాదారులకు, స్వదేశీ అండ్ విదేశీ బ్యాంకింగ్ వ్యాపారములు నిర్వహింపబడును.

బి. వివేకానందం, మేనేజరు, హైద్రాబాద్. | ఎన్. ఎమ్. భోషి, జనరల్ మేనేజరు.
A.A.

కుష్ఠు, బొల్లి
మేహపొడ, దద్దులకు గ్యారంటీ చికిత్స
జి.వి.రెడ్డి అండ్ కో రిజిష్టర్డ్ క్యాటలాగు
"భాస్కరాత్రమము" సలహా ఉచితం.
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.
బ్రాంచి: గాంధీనగర్, బెజవాడ.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ అనుబంధం

అంధులను సమాజానికి అర్హులుగా చేయుటలో శిక్షణ

ఎ. ఎచ్. మోర్టిమర్

అంధులకు ఉద్దేశింపబడిన అన్ని సంక్షేమ కార్యక్రమాలయొక్క అంతిమాశయం వారికి గల ఇబ్బందులను, అసమర్థతలను తొలగించి, సమాజములోని ఇతర సభ్యులకు వలె సముచితమైన స్థానమును స్వయంకృషితో సంపాదించేలా చేయుట. ఈ ఆదర్శములపైనే డెహరాడూన్‌లో పరియోజన అంధశిక్షణ శిబిరము స్థాపింపబడి నిర్వహింపబడుచున్నది. సంఘానికి సాధారణ ఇతర సభ్యులవలె అర్హమైనవారినిగా చేయుటకు అనగ అంధులు వారి జీవనోపాధి, ఇతరులపై ఆధారపడకుండా స్వయంవ్యక్తిత్వముగలవారినిగా చేయుటయేగాక అన్ని అవసరాలకు, అన్ని పనులకు సంఘమునకు అర్హమైనవారినిగా చేయుట, సంఘము వారిని స్వీకరించునటుల చేయుట. ఈ మాటలు కేవలము అసంభవముగా కాన్పింపగలవు కానిగా అనుభవములో నెనెందరినో అంధుల చూచినాను- వారి జీవితములో వారు చేయు కార్యకలాపములకు గ్రుడ్డితనము ఒక ఆటంకముగా చెప్పుటకు వలనుపడదు. వారి పరిస్థితిని నేను పూర్తిగా మరచి, గ్రుడ్డివారని భావింపక కొన్ని కాగితములు ఇచ్చి చదువుమని అడిగినేనే పశ్చాత్తాపపడుట జరిగినది. అప్పుడుగాని నాకు వారి యథార్థ పరిస్థితి జ్ఞప్తికిరాలేదు.

అంధులయొక్క వివిధ అసమర్థతలు తొలగించుటలో వారికి ఇచ్చు శిక్షణ చాలా కొద్ది సాంకేతిక [illegible] ఇవి ప్రథమ ఆవశ్యకత. అంధులకు ఇట్టిసంస్థలలో సమర్థవంతముగా శిక్షణఇచ్చి వారికి స్థిర ప్రాప్తి పదికపై ఉద్యోగముల చూపింపవలెను. అంధులలో కొందరిని ఏరి వారికి ఇట్టి ఉద్యోగముల చూపినారు ఎంత సమర్థవంతముగా పని చేయగలరో పరిశీలించుటతోపాటు వారినిగూర్చి వారి యజమానులు తోటి ఇతర సాధారణ ఉద్యోగులు ఎట్టి అభిప్రాయమునుకలిగిఉన్నారో తెలిసికొనుటకు ప్రయత్నము జరిగినది. తమ సంస్థలలో అంధులు సరిగా పనిచేయగలరని చాలా మంది యజమానులు గ్రహింపగలుగడమే కాక, ఉద్యోగములు ఇవ్వడానికి సిద్ధపడిన కొద్దిమంది గూడా అంధులు చక్కగా పనిచేయగలరని పరిపూర్ణమైన సంతృప్తిని పొందినారు. అంధులతోపాటు వారి పక్కనే పనిచేయు ఇతరులుగూడా వీరంటే ఎక్కువ సానుభూతిని ప్రేమను, కనబరచ సాగినారు.

దీనితోపాటు బొంబాయి, కలకత్తా నగరములలోని ఒకటి రెండు పారిశ్రామిక కేంద్రములలో ఉద్యోగములు అందలి వివిధ పని విభాగములు సర్వేజరుపబడినది. ఇందువల్ల కలకత్తాలోని ఒక్క పారిశ్రామిక సంస్థలో మినహా ఇతర చోట్ల గ్రుడ్డివారికి వెంటనే ఉద్యోగములు లభింపకపోయినప్పటికి పెద్ద పరిశ్రమలలో సహితం గ్రుడ్డివారు పని చేయుటకు చాలా అవకాశములు కలవని స్పష్టమైనది. వీని తర్వాత మద్రాస్ ప్రాంతంలో గ్రుడ్డివారికి గల ఉద్యోగ అవకాశములగూర్చి పెద్ద పెట్టున సర్వే చేయబడినది. ఇందువల్ల ఆర్గురు అంధులకు ఉద్యోగాలు ఇప్పించబడినవి. దీని ఫలితంగా మద్రాసులో అంధ యువకుల శిక్షణ కేంద్రంశాఖ ఏర్పరచబడి వీరికి ఉద్యోగాలు వెదకే కార్యాలయంగూడా స్థాపింపబడినది. తొలుత అంధులకు ఉద్యోగాలు వెదకే కార్యాలయం తాత్కాలికమూ మరియు ప్రయోగపూర్వక పద్ధతిలోనే ఏర్పరచబడినది. అయితే ఇది ఒక నూతన ప్రయత్నము కొత్త పద్ధతికి చెందినది కావున చేపట్టినపని అంత సుకరముగా నడవలేదు. ఫలితములు ఆశించినంతగా కలుగలేదు. [illegible] ప్రజలనుండి ఆర్థికంగాను, ఇతరవిధాలా లభించే సహాయ సహకారములపైననే వీని పరిమితి ఆధారపడిఉంటుంది. ఇక అంధ వయోజనుల శిక్షణా సంస్థకు ప్రభుత్వం ఉదారంగా ద్రవ్య సహాయము చేయుచున్నది- అందువల్ల దీనికి అవసరమైన సాధనసామగ్రిని తగు ఉద్యోగి బృందమును సమకూర్చుకొనగలిగినాము- అంధులకు శిక్షణ ఇచ్చుటలో ఎదురగు అన్నిటికన్నా ప్రధానమైన ఇబ్బంది అంధులకు వారి సహనశక్తుల కలికితెచ్చుటకు పోద్బలపరచుట- ఈ సంస్థ ఉద్యోగిబృందములో తగినంత మంది సమర్థులగు అంధులు కలరు. శిక్షణారంభములో ఆదరణరీత్యా ప్రత్యక్షంగా ప్రదర్శించి, అంధులకు విశ్వాసము కలిగింపచేసినయెడల వారు మనము చేయుమనికోరిన పనులు తమ శక్తికిమించినవి కావని భావించి వారు అందుకు ఉద్యమింపగలరు. ఈ స్థాయికి వారు చేరి యెడల అంధత్వము మినహా వారికి మరేలోపము లేదు కావున శిక్షణలో తీవ్రగతిని అభివృద్ధిని పూరించుకొనెదరు.

అంధులకు ప్రధానంగా నేర్పబడే వృత్తిపనులు ప్రధానంగా గ్రామచేతి వృత్తులకు సంబంధించినవి. అవి చెనత ఉన్ని వడకుట, నవారు నేయుట, ప్లాస్టిక్ మొదలగు ఇతర వస్తువులతో సామానుల తయారుచేయుట మున్నగునవి ఇవికాక టైప్‌రైటింగ్ సంగీతపు తరగతులుగూడా కలవు. కుర్చీలకు ఫ్రేము అల్లుటగూడా వీరికి నేర్పబడు వాటితో ప్రధానమైనది. ఇక్కడ నేర్చుకొన్న ఈ వృత్తుల ద్వారా అంధులలోచాలామంది తమ జీవితములు తాముసుఖముగా గడుపుకొనగలరని జీవనోపాధిని సంపాదించుకొనగలరని నిస్సంశయముగా చెప్పవచ్చును. అయినప్పటికి ఇతర పరిశ్రమలలో అంధుల తగినంతనుమందిని తీసుకొనవలసిన ఆవశ్యకత కలదు. పరిశ్రమలలో ఎన్నో పనులు అంధులకు అనుకూలమైనవి వారు చేయగలిగినవి ఉంటవి. చేయుపనినే తిరిగి [illegible] ప్రజలు కలవు. ప్రయివేటు సంస్థలు స్కీములు [illegible] అయినను మాదృష్టిలో తగుమాత్రపు ఉత్సాహమే చేకూరినది. మేము పారిశ్రామికవేత్తలను అర్థింపగా అంధులకు పనిని ఇచ్చి వారి సమర్థతలను విలువలను పరిశీలించుటకు అవకాశాల సమకూర్చారు. యజమానులు ఇట్టి సంసిద్ధతను కనపరచడం వాస్తవంగా ఉత్సాహకరమయినదే. ఇంకొక విశేషమేమనగా అంధులకుఇచ్చే సౌకర్యాలపట్ల సాధారణ కార్మికులు ఈర్ష్య చెందలేదు. అంతటా పరిస్థితులు ఈ విధంగానే ఉన్నవని చెప్పుటకు వీలులేదు. కొన్ని స్థలములలో గ్రుడ్డివారి వెంట పనిచేసే సాధారణ కార్మికులు వీరిని చూచి ఈర్ష్య చెందడం సహకార భావంలో వ్యవహరించకపోవడం జరిగినప్పుడు వారికి పరిస్థితుల సరియైన విధంగా అవగాహన చేయుటతో తమ వైఖరిని మార్చుకున్నారు.

అంధులకు ఉద్యోగాల వెదకే ఉద్యమాన్ని ప్రారంభించినప్పటినుండి ఇప్పటి వరకు మేము 67 మందికి ఉద్యోగాలు చూపెట్టగలిగాము. అవి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలోని ఇన్‌స్పెక్షన్ డిపార్టుమెంట్లు, యంత్రములు నాటి విభాగాల పరిశీలించు విభాగాలు, టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలు, అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు, భారత టెలిఫోన్ పరిశ్రమ, కలకత్తా ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్. మేము శిక్షణ యిచ్చి తయారు చేసినవారి నందరిని పరిశ్రమలలో ప్రవేశపెట్టలేదు. కొందరు ఇతర అంధ పాఠశాలలకు ఉపాధ్యాయులుగా పంపబడినారు. మరికొందరికి స్వంతముగా నేత వృత్తిని, కుర్చీల చట్టములుఅల్లు పనిని అవలంబించుటకు ఆర్థికసహాయమిచ్చి తోడ్పడనైనది. ప్రభుత్వం ప్రత్యేకంగా అంధుల పునరావాసానికై ఒక నిధినిఏర్పాటు చేసినది. ఈ నిధినుండి వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేయబడుతుంది. మాయొక్క యీ స్కీము ఎంత విజయవంతమైనదనగా, అంధ పరియోజన శిక్షణకేంద్రంలో తర్ఫీదును పొందడానికి ఎక్కువమంది ముందుకు వస్తున్నారు. దీ ద్వారా ఉద్యోగాలు పొందడానికి ఉత్సాహాన్ని చూపుతున్నారు. అంధులకు ఉద్యోగాల వెదకడానికై ఏర్పరచబడిన సంస్థే మేము శిక్షణ ఇచ్చిన అంధులకుఉద్యోగాల చూపిపెట్టి, వారికి తోడ్పడుచున్నది.

ఇట్టి పనిలో ఆసక్తిగల్గి, ఈ పనిని చేయుటకు సిద్ధపడేవారికి కొన్నిసలహాల ఇవ్వడంతో ఈ వ్యాసాన్ని ముగిస్తాను. అంధులకు ఉద్యోగాలు వెదకడానికి వెళ్ళినప్పుడు ముఖ్యముగా గమనింపవలసినది యజమానులను నిస్సహాయులయిన అంధులకు ఉద్యోగం ఇవ్వవలసినదిగా ప్రార్థిస్తున్న తరగులో వెళ్ళకూడదు. ఆవిధంగా అభ్యర్థింపకూడదు. అంధుని ఉంచుకొనడంవల్ల అతనికి తోడ్పడటమేకాక, అతను సమర్థవంతంగా, నిజాయితీతో పని చేయగలడని అతని వ్యాపారం అభివృద్ధి చెందగలదనినచ్చచెప్పాలి. రెండవది, అంధునికి ఉద్యోగం కల్పించడమనేది ఈవరకే పనిచేస్తున్న మంచివానిని తొలంచి, ఇతనికి ఉద్యోగం ఇవ్వడంకాదు. ఇలా జరుగకుండా చూడాలి. మూడవది, ఉద్యోగాన్ని వెదకడం అంధునికై అని గమనించి అతన్ని ఉద్యోగములో పెట్టడంలో అతనికి తోడ్పడే సహకార్మికుని చూపి సమన్వయపరచాలి. స్వయంగా అంధుడు అతని అంతట అతనే పనుల నిర్వహించడం తొలి దశలో ఇబ్బందితోకూడిన పని కావచ్చును. అంధుల సహజశక్తుల వికసింపచేయుటకై సాధారణ ప్రజానీకం గ్రహించవలసినది, తోడ్పడవలసినది ఎంతోఉన్నది. పెక్కు సంస్థలు అంధులను విశేషమునా ఉద్యోగాలలోకి తీసుకొనే మంచి రోజులు రానాలని మేము ఎదురు చూస్తున్నాము. ఇందువల్ల అంధులకు, వారి యజమానులకు పరస్పరం లాభం చేకూరగలదు.

అంధులకు బొంబాయిలో మాతస గృహం

బొంబాయిలో అంధుల కొరకు నూతన పారిశ్రామిక గృహం నిర్మించబడుతుంది. ఈ గృహంలో గ్రామసీమలనుండి వచ్చు అంధులకు న్యాయసలుకశిక్షయిఇవ్వబడుతుంది.

పారిశ్రామిక గృహపు ఉద్దేశం:

భారత దేశంలో అంధ విద్యార్థుల విద్యా వ్యాసానికి నిర్మింపబడిన విద్యాలయాలు 70, అందు 60విద్యాలయాల్లో 18ఏండ్లలోపుగల విద్యార్థులనే చేర్చుకోవడం జరుగుతుంది. అంధ వయోజనులకు వ్యవసాయ వృత్తిని గురించి నేర్పు అంధ పాఠశాలలే మన దేశంలో లేవు. అట్టి విద్యాలయాల అవసరం నేడు ఎంతైనా ఉంది.

బొంబాయి రాష్ట్రంలో సౌకర్యాలు:

బొంబాయిలో అంధ జనాభా 1,50,000 అందుకు ఒక్క పారిశ్రామిక విద్యాలయమేఉంది. దాని పేరు యస్. యస్. డి. పారిశ్రామిక గృహం. ఇది పర్లీలో ఉంది. ఇందులో సీట్లు 120 వీనా ప్రస్తుతం 141 అంధ విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. చెత్తం అల్లకం, నేత, ఆట పాటలలో యీ విద్యాలయ విద్యార్థులు గత సంవత్సరం రూపాయలు 40,000 గడించారు. భారత దేశంలోగల అన్ని విద్యాలయాలకన్నా ఇది అగ్రగణ్యమైనది. బొంబాయి ప్రభుత్వం ప్రభుత్వశాఖలకు నోటీసులద్వారా యీవిద్యాలయపు వస్తువులనే కొనివాడుటకు ఆజ్ఞా నిస్తుంది.

కమిటి

స్థాపించబడనున్న నూతనగృహం అంధుల జాతీయ సంస్థ పర్యవేక్షణలో నడుస్తుంది. బొంబాయిరాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీహెచ్. శాంతిలాల్‌షాగారి ఆధ్వర్యంలో ఒకప్రభావితమగు అజమాయిషీ సంఘం ఏర్పడింది. ఈ సంఘానికి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె. విఠాన్‌లామ్, గౌరవ సభ్యులు శ్రీయుతులు లెఫ్టినెంట్ నార్‌డేకర్, క్యాప్టెన్ హెచ్. జె. యం. దేశాయి.

ఏబది మంది అంధులకుపయోగం:

ఈ స్కూలు 1956 జూలై 16 వ తేదీన జోగేశ్వరిలో ప్రారంభం కాగలదు. ప్రథమ సంవత్సరం ఇందులో 50మందిని చేర్చుకుంటారు. ఈ ప్రణాళిక సేట్ గోవాన్‌జీ ముంబర్‌జీ బానాజీగారి ట్రస్టీలబౌదార్య సహాయ సానుభూతులవల్ల అమలులోకి రాగలిగింది. వారు సుమారు 8000 స్క్వేరు గజములుగల భూభాగపు భవనమును నామకార్థ కిరాయి (సంవత్సరానికి రూ పాయి) పై జాతీయ అంధ సంస్థ యీ భవనమును ఉపయోగించుకున్నంతకాలం ఇవ్వడానికి అంగీకరించారు.

వ్యవసాయం, పరిశ్రమలు

ఈవిద్యాలయంలో చెత్తం, అల్లకం, నేత, బ్రష్‌లు చేయడం, సంగీతం మొదలగు విద్యలు నేర్పబడును. గ్రామసీమలనుండి వచ్చు అంధులకు ప్రాముఖ్యమిచ్చి వ్యవసాయ విధానం శిక్షణ గరపుదురు. నూతన విద్యాలయానికి "ముంఛెర్‌జీ నారోజీ బానాజీ అంధ పారిశ్రామిక విద్యాలయం" అని నామకరణం చేయబడింది. సేట్ గోవాన్‌జీ ముంఛర్‌జీ బానాజీ ఆస్తికి ట్రస్టీగా ఉన్న మిస్. సెరన్ బాయి, యం. బానాజీ యీ విద్యాలయం కొరకు విలువగల ఆస్తిని అంకితం చేసింది. ఈమె వితరణ గుణం కొనియాడదగినది. నగరపు అంధ జనం సతతం వీరికీర్తి గానము నాలపిస్తూ ఉంటారనడంలో సందేహంకూడదు.

అంధులకు జాతీయసంస్థ

ఈ సంస్థను జనవరిలో 1952 వ సంవత్సరంలో బొంబాయిలో శంకుస్థాపన చేయబడింది. కొద్ది కాలంలో నేయీసంస్థ అద్వితీయంగా పని చేసింది. సుమారు 50 అంధ కార్మికులు వివిధ పారిశ్రామిక సంస్థలలో చేరికన్నులున్నవారి వలెనే వేతనములు పొందుతున్నారు. యీ జాతీయ సంస్థ అనుబంధ విద్యాలయాలుగా రూపొందిన అన్ని అంధ స్కూళ్ళకు విశాఖములనుమంజూరు చేస్తున్నది. అంతేగాక కాలేజీల్లో విద్య నభ్యసిస్తున్న అంధ విద్యార్థులకుగూడ ఉచిత వేతనములను ఇస్తున్నది. ఈ సంస్థ అంధులకు సంబంధించిన సమస్త విషయాలను శ్రద్ధతో పరిశీలించి తరణోపాయాన్నార్గాన్ని అన్వేషిస్తున్నది. అంధులకు పునరావాసం, శిక్షణ, ఉద్యోగము, తదనంతరం పరిరక్షణ ఆదిగాగల సమస్త విషయాలను శ్రద్ధతో ఆయారాష్ట్రప్రభుత్వాలతో సంప్రతిస్తున్నది. ఈ జాతీయసంస్థ సలహా సమన్వయించే కేంద్రప్రభుత్వము బధిర, అంధ, అంగవికల జనాభా సౌకర్యార్థం జాతీయ సలహాసంఘాన్ని రూపొందించింది ఇలాంటి ఎన్నో పారిశ్రామిక విద్యాలయాలు మన దేశపు అంధజనానికి అవసరమని తప్పక చెప్పవచ్చు.

సాంఘిక సేవ: దేశీయ పథం

డా॥ జిల్ పిరోజ్ బుల్సారా

యుద్ధానంతరం ఆసియాలోని ప్రభుత్వాలూ, ప్రజలుకూడా సంక్షేమ కృషిపట్ల అధికశ్రద్ధ చూపుతున్నారు. స్వాతంత్ర్యం రావడంతో ప్రజల దృష్టి వారి భవిష్యత్ గమనంపై పడింది. దానికి సంక్షేమం ముఖ్యం. సంక్షేమంలో శారీరక, మానసిక మరియు మొత్తం సంఘనైతిక సంక్షేమాలు చేరి ఉంటాయి. వ్యక్తులు,కుటుంబాల ఆర్థిక పరిస్థితిని చక్కబరచనిదే సంఘ నైతిక, మానసిక శారీరక సంక్షేమం సాధ్యంకాదు. మన సాంఘిక అవసరాలలో అనేకం ఆర్థిక కారణాల వలననే ఉత్పన్నమవుతున్నట్లు పరిశీలకులు గమనిస్తున్నారు. అందువలన వెనుకబడిన దేశాల సాంఘిక సంక్షేమంలో ఆర్థికాభివృద్ధి ముఖ్యం. ఉత్పత్తి పెరగడం, కుటుంబాదాయం పెరగడం, జాతీయ సంపద సమపంపిణీ యిందు చేరియుంటాయి.

సాంఘిక అవసరాలకు ఆర్థిక కారణాలు

చాల పురోగమించినదేశాలలో సాంఘిక సంక్షేమం నిరుద్యోగ నివారణకు, సాంఘిక అవసరాల నివారణకు ఉద్దేశించ బడగా వెనుకబడిన దేశాలలో సహాయ, పునరావాస కృషిలోని సాంఘిక అంశాలు ఆర్థిక సహాయంతోకూడి ఉంటాయి. పారిశ్రామికంగా పురోగమించిన దేశాలు చాల వరకు లేమి సమస్యను నివారించినవి. అందువలన వారి సంక్షేమ సమస్యలు నిపుణుల సలహా, కొద్ది మంది పునరావాసం వరకు పరిమితమై ఉంటాయి. వెనుకబడిన దేశాలలో మాత్రం వ్యక్తి మరియు కుటుంబ సంకటాలు దారిద్ర్యం, నిరక్షరాస్యత వలన మరింతగా పెరుగుతాయి. అదీకాక పారిశ్రామికంగా పురోగమించిన పశ్చిమ దేశాలలోని 50 నుండి 80 శతి ప్రజలు పట్టణ వాసులు వెనుకబడిన దేశాల ప్రజలలో 80 నుండి 90 శతి వరకూ ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ వ్యవసాయంపై జీవిస్తారు.

సాంఘిక సమస్యలు

అందువలన మన దేశంలోని సాంఘిక సంక్షేమం విషయమై మనం పశ్చిమ దేశాలకు అనుగుణమైన పద్ధతులన్నిగాక వేరు విధమైన పద్ధతులన్ని అవలంబించవలసి ఉంది. వ్యవసాయ సమాజాలలో సాంఘిక సంక్షేమ సమస్య చాల విస్తృతమైనది. వ్యవసాయానికి శాస్త్ర పద్ధతులు యంత్రాలను ఉపయోగించి, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రవేశపెట్టి, పరిశ్రమలన్ని హెచ్చించి, ప్రజల అనాగరిక జీవన విధానాన్ని మార్చడానికి సాంఘిక విద్యను ప్రవేశపెట్టి వారి ఆరోగ్యం, జీవన అభ్యాసాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించ వలసి ఉన్నది.

వాలంటరీ కృషికి ప్రభుత్వ సహాయం

సహాయ కార్యక్రమాలలో వాలంటరీకృషికి ప్రభుత్వ ఆర్థిక సాంఘిక అభివృద్ధికార్యక్రమాలు సహాయపడాలి. ప్రభుత్వ ప్రతినిధులు ప్రజా కృషిని ప్రోత్సహించాలి ప్రభుత్వ సాంకేతిక నిపుణులు స్థానిక ప్రజల ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సలహాలు యివ్వాలి. స్వయం సహాయం, ఆత్మవిశ్వాసం ప్రాతిపదికగా ప్రజల కృషికి ప్రభుత్వం విస్తారంగా విరాళాలిస్తూ ప్రాథమిక ఉత్పత్తిని ఎక్కువ చేయాలి. ఆసియా, ఆఫ్రికా దేశాలలో కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజక్టులు ఒక నూతన శకాన్ని ప్రారంభించాయి. ఇవి దేశము అవసరాలకు అనుగుణంగా రూపొందించబడినవి ఇవి స్థానిక ప్రజలు, వస్తు సంపదతో పని చేయాలి గనుక స్థానిక సాంఘిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జాతీయ ఆదర్శాలతో వీటిని నిర్వహించినప్పుడు ఇవి మరింత సమర్థవంతంగా ఉంటాయి.

కుటుంబ పరిమితి అంగవిహీనులు

పురోగమించిన దేశాలలో కుటుంబ సభ్యుల సంఖ్య పరిమితంగా ఉంటూ, నిర్లక్ష్యం చేయబడిన పిల్లలు సమస్యలుగా తయారయిన కుటుంబాలు, పిల్లల దుర్వర్తన కేసులు చాల తక్కువగా ఉంటాయి. వెనుకబడిన దేశాలలో జనన సంఖ్య పెరుగుతూ, మరణ సంఖ్య తగ్గుతూ పెద్దపెద్ద కుటుంబాలు ఏర్పడటం పెద్ద సమస్యగా ఉంది. జనాభా పెరిగేకొలది ప్రజల పోషణ తగ్గుతున్నది. పురోగమించిన సమాజాలు అంధులు, చెవిటివారు, మూర్ఖ, క్షయ మున్నగు వ్యాధి గ్రస్తులు, వృద్ధుల పట్ల ఎక్కువ శ్రద్ధ వహించి వారికి తగు సంస్థలు, వర్తుపాపులు నెలకొల్పుతున్నవి. వెనుకబడిన దేశాలలోశారీరకంగా అంగ విహీనులైనవారు, సాంఘిక, మానసిక అవసరాలకు లోనయిన వారి సంఖ్య చాల ఎక్కువగా ఉంది. వీరిపట్ల శ్రద్ధ వహించే శిక్షితులైన సాంకేతికుల సంఖ్య, ఆర్థిక పాటవం చాల తక్కువగా ఉంది. అందువలన ఈ సమస్య చాల స్వల్పంగా మాత్రమే ఎదుర్కొబడుతున్నది. ఒకటి రెండు తరాలలో అంగ విహీనుల సంఖ్య తగ్గగలదనే ఆశాభావంతో దీర్ఘకాలిక నిరోధ మరియు విద్యా విషయక కార్యక్రమాల్ని మనం చేపట్టవలసి వస్తున్నది.

ఆరోగ్య సేవలు, ఆరోగ్య విద్య

అదే విధంగా ప్రజలకు తగు ఆరోగ్య సదుపాయాల్ని కల్పించే విషయంలోకూడా పశ్చిమ దేశాల్ని అనుకరించలేము. పాఠశాలలు, ఫ్యాక్టరీలు, వయోజన తరగతులు, సినీమా, రేడియో, పత్రికలు,ప్రదర్శనలు, మార్కెట్లు సంతలలో ప్రచారం ద్వారా ఆరోగ్య విద్యను వ్యాపింప జేయడం ద్వారా అనుపత్రులు, వైద్య బృందంయొక్క సంఖ్యనుతగ్గించడానికి మనం ప్రయత్నించవలసి ఉంది.

కృషి పద్ధతులు

పశ్చిమ దేశాలలో ఆచరించబడే పద్ధతులు వెనుకబడిన దేశాలలోని సాంఘిక సేవకులకు తోడ్పడవు స్థానిక పరిస్థితులలో పశ్చిమ దేశాల పద్ధతులు ఉపయోగించ బడక పోయినా వారికిచ్చే శిక్షణలో అవికూడ ఉంటాయి. అయితే కేసు వర్కు, గ్రూప్‌వర్కు పద్ధతులు చాల వరకు కొద్ది మార్పులతో యిక్కడ ఆచరించబడ గలవు.

వివిధ సంఘాల ఆశయాలతో బాటు గత అనుభవాలు, ఆశయాలు, జీవన విధానంపై చాల ప్రభావాల్ని వేస్తాయి. తాము సంకల్పిస్తున్న జీవితాదర్శాల ప్రభావం సాంఘిక సమస్యల పరిష్కార పద్ధతిపై పడుతుంది.

మన విధానాలు వేరు

ప్రజల పరిస్థితిని బాగు చేయడానికి సహాయపడే శక్తులతో కలసి పని చేయడంలో స్థానిక పెద్దల సంస్థలు, పంచాయితీలు, మసీదు, దేవాలయం, కమ్యూనిటి గృహం మున్నగునవి తక్కువ ఖర్చుతో వినియోగించుకొనబడుతాయి. నిర్ణీతకాలంలో తగినంత మంది డాక్టర్లు, నర్సుల్ని సమకూర్చడం కష్టసాధ్యంగాన గ్రామీణ ఆరోగ్య సమస్యలలో చాల భాగం ఈ విధంగా పరిష్కారం అవుతాయి.

ప్రపంచ మంతటా సాంఘిక సంక్షేమం చివరకు మానవుని ప్రధాన అవసరాలైన ఆకలి, కామవాంఛ, విజ్ఞాన తృష్ణ, సాంఘిక గౌరవాన్ని తీర్చడానికి ఉద్దేశిస్తూ ఆనారోగ్యాన్ని పారద్రోలి మానవ జాతికి తోడ్పడుతుంది. శిక్షితుడైన తెలివైన సంఘసేవకుడు స్థానిక పరిస్థితుల్ని పరిశీలించి వాటికి అనుగుణంగా తన పద్ధతుల్ని రూపొందిస్తాడు.

అల్పకాల శిక్షణ ప్రణాళికానంతర రక్షణ వృత్తుల ప్రారంభం

అనుకున్నప్రకారం మేము ఢిల్లీలో ఉన్న సోష్యల్ వర్కర్స్ స్కూలుకు (సాంఘిక కార్యకలాపాల బడి) జులై 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు చేరుకున్నాము. గోకేదంపతులు అతిథులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారు. మేము నూతనంగా కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు పక్షాన నిర్మింపబడుతున్న భవనం వైపునకు వెళ్ళాము- ఈ భవనంలో విద్యార్థులకు అల్పకాల వృత్తుల శిక్షణ ఇవ్వబడుతుంది. మేము చేరుకున్న స్థలానికి విద్యార్థులేగాక, సాంఘిక సంక్షేమ కార్యకలాప నిర్వహణలో సిద్ధహస్తులగు డైరెక్టర్లు, ఉన్నతాధికారులు; ప్రవీణులైన ఆచార్యులు హాజరైనారు. కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షులు శ్రీ ఆర్. ఎస్. కృష్ణన్. శ్రీ పి. డి. కుల కర్ణి, శ్రీ వి. వి. శాస్త్రి గారలు కూడ ఆహ్వానింపబడినారు- కార్యక్రమానికి ప్రారంభింపబడిన సరంజామాఅంతాసాంఘిక సంక్షేమ శబ్దార్థాలకు అనుగుణంగానే ఉన్నది. ప్రేక్షకజనానికి మామూలు కుర్చీలు వేయబడినవి. ప్రేక్షకజనం ముందు రెండుమూడు కుర్చీలు ప్రముఖ అతిథులు, కేంద్ర గృహవ్యవహారశాఖ మంత్రి శ్రీ బి. యన్. దాతార్, సాంఘిక సంక్షేమ విద్యాలయ ప్రిన్సిపాల్ గారల కొరకు చేయబడినవి. సరిగా 6-30 గంటలకు మంత్రి శ్రీ దాతార్, విద్యాలయ పర్యవేక్షకసంఘఅధ్యక్షుడు శ్రీ గోరేలో హాజరైనారు- స్కూలులో ప్రారంభింపబడు శిక్షణను గురించి ప్రస్తావిస్తూ శ్రీ యం. యస్. గోరే, అల్పకాల శిక్షణ ప్రణాళిక మరియు అనంతర రక్ష వృత్తుల పరిరక్షణ కొరకు కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు రెండు సలహాసంఘాలను నియమించినది. ఈ విద్యాలయంలో గృహ పరిశ్రమలు, స్త్రీపురుషుల కనువగు విధమున వృత్తులు నేర్పబడును అంతేగాక జైలునుండి విడుదలైనవారికి, సాంఘిక జీవితంలో రక్తి చెడినవారికి, విచ్చిన్న ఆస్పత్రులనుండి విడుదలైనవారికి, బాల నేరస్తులపరూడ వారివారి స్థితిగతుల కనువగు వృత్తులు నేర్పబడును. ఇలాంటి కార్యక్రమాలలో గృహవ్యవహారాలశాఖకు సన్నిహిత సంబంధం ఉండేవుంటుంది. ఈ విషయంలో గృహవ్యవహారశాఖవారు శ్రద్ధ తీసుకొని పదిన్నర కోట్ల ద్రవ్యాన్ని ఇటువంటి శిక్షణకేంద్రాలను నడపడానికి కేటాయించారు.

ప్రస్తుతం మనకు కావలసింది సుశిక్షితులగు సిద్ధవ్యక్తులు. అని శ్రీ గోరే ప్రవచించారు. ఈ విషయంలో కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డువారు "ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోష్యల్‌వర్క్" లో యీ కార్యక్రమాన్ని చేబూనునని ప్రోత్సహించారు. ఈ స్కూలుకూడ తత్కార్యక్రమాన్ని అంగీకరించినది. ఈ అనంతరరక్షణ ప్రణాళికలో కొంత మిశ్రమ పాఠ్యక్రమ విధానము అవలంబించబడును. ఇందు లెక్చర్లు, ఫీల్డువర్కు మరియు సాంఘిక కార్యముల రీసెర్చి ప్రారంభించబడును. శిక్షణకాలంలో విద్యార్థులు సాంఘిక కార్యక్రమ విధానము సభ్యసించి కొన్ని ప్రాంతాలు పర్యటించి దేశంలో అక్కడక్కడున్న ముఖ్య సాంఘిక సంక్షేమ కేంద్రాలను దర్శిస్తారు. ఈ శిక్షణ పొందిన తరువాత విద్యార్థులను సుమారు ఒక నెలపాటు ఏదేని ఒక శిక్షణకేంద్రములో ఉంచి, అక్కడి పరిస్థితులను దక్కగాఅవగాహన చేసికొని అందుగలలోపాలను తెలిసికొని వాటిని సరిచేయుటకుతమ శక్తియుక్తులనువినియోగించు అవకాశం ఇవ్వబడుతుంది అని శ్రీ గోరే ముగించారు. అనంతరము కేంద్ర మంత్రి శ్రీ దాతార్ ఇలా ప్రారంభించారు:

"శ్రీ గోరే విధానం గృహవ్యవహారశాఖ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో చాల శ్రద్ధ వహిస్తుందని సెలవిచ్చారు. నేను ఒక్క విషయం స్పష్టం చేయదలచుకున్నాను. సాంఘిక సంక్షేమాన్ని ఏ ఇతర మంత్రాంగం చేపట్టనందువల్ల యీ కార్యక్రమం గృహవ్యవహారశాఖ పాలబడింది.

మీ కార్యము జాతీయవికాస కార్యక్రమము. దేశసేవాభావము ఉన్నవారే యీ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించగలుగుతారు. సాంఘికసంక్షేమ కార్యక్రమములలో పాల్గొనుచున్నవారికి తమ పిల్లలు, భార్య, తలిదండ్రులు, అన్నదమ్ములే కుటుంబంకాదు, దేశంలోగల 36 కోట్ల జనాభా మీ కుటుంబభాగమేనని పరిగణించాలి. రానున్న ఐదు సంవత్సరాలలో మీ భుజస్కంధాలపై గురుతర భారం ఉంది. దానిని మీరు సక్రమంగా, సునాయాసంగా నిర్వహించి నిరూపించాలి. భారత దేశం ఒక విముక్త పంథాలో ప్రజాస్వామ్య విధానాన్ని అమలులో పెట్టగలచుకున్నది. గ్రామసీమల చెడుప్రవర్తనలను దూరగించుటకే మనం గ్రామాలలో ప్రవేశించాలి. మనం సామ్యవాదరీతి సమాజ నిర్మాణానికే కటిబద్ధులమైనాము. కనుక సంఘమే మనకు శరణ్యము. సంఘాన్ని విడిచి సుఖంగా జీవించదలచుకున్నవారు భ్రమకు లోనైపోతున్నారు. సంఘపుస్థాయి మన స్థాయిలో ఉన్నవాడు మనకు నిజమైన సుఖానుభవం కలుగుతుంది. మహాత్ముని ప్రవచనానుసారము దరిద్రనారాయణుడే పరమాత్ముడు. మనులకు భూతకాలం. పాపిష్టులకు భావికాలం ఉన్నది. కాబట్టి అక్రమ ప్రవర్తకులను, సుశిక్షితులనుచేసి, వారికి సక్రమమార్గం చూపడమే మన కర్తవ్యం. నేటి అక్రమ ప్రవర్తకులే రేపటి సక్రమయోగులుగా రూపొందవచ్చు. మనము మనపాలగుదేశంనుండివచ్చిన కాందిశీకులవే కాక, ఆత్మవికాసం లోపించిన దేశీయ కాందిశీకులకుగూడ ఇక్కడ నివాసం కల్పించవలసి ఉంది.

(4 వ పేజీ చూడుము)

భారత దేశంలో కళా పీఠాలు

మ్యూజియంల స్థాపనోద్యమం పుట్టుపూర్వోత్తరాలు

మొట్ట మొదట్లో కళాభిరుచిగల కొందరు వ్యక్తులు, కొన్ని ప్రయివేటు సంస్థలు ప్రదర్శించిన శ్రద్ధానక్తులు జరిపిన ప్రత్యేక కృషి ఫలితంగా భారతదేశంలో ఈనాడు మ్యూజియంలు ప్రాచీన కళావైభవముతో విరాజిల్లుతున్నాయి.

భారతదేశంలో మ్యూజియంల స్థాపనోద్యమం 1784 లో ప్రారంభమైంది. ప్రముఖ ఆంగ్లేయ విద్వాంసుడు సర్ విలియం జోన్సు 1784లో ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్ అనే సంస్థను నెలకొల్పడంతో మ్యూజియంల స్థాపనోద్యమానికి భారతదేశంలో అంకురార్పణ జరిగింది. ఆసంస్థయొక్క మ్యూజియంలో రెండు విభాగాలుండేవి. పురావస్తుసంపద, మానవశాస్త్ర శాఖలుగల విభాగం ఒకటి, భూగర్భశాస్త్రం, జీవశాస్త్ర శాఖలుగల విభాగం రెండవది. ఆ మ్యూజియం సత్వరమే అభివృద్ధి చెందింది. 1839 లో తూర్పు ఇండియాసంఘం పాలకవర్గం ఆమ్యూజియంయొక్క పోషణకు కొంత ధనాన్ని మంజూరుచేస్తూ, ప్రత్యేక సందర్భాలలో అదనపు గ్రాంటులను మంజూరు చేయాలని అప్పటి ఇండియా గవర్నమెంటును ఆదేశించారు. 1840 లో కలకత్తాలో ఆర్థిక భూగర్భ శాస్త్ర విశేషాలకు సంబంధించిన మ్యూజియం నెలకొల్పబడింది. ఈ మ్యూజియం మొదట్లో ఏషియాటిక్ సొసైటీ భవనంలోనే వుండేదిగాని తర్వాత భారతప్రభుత్వ భూగర్భ పరిశీలనల కార్యాలయ భవనంలోకి మార్చబడింది. అతర్వాత ఏషియాటిక్ సొసైటీవారు ప్రభుత్వంతో దీర్ఘకాల సంప్రతింపుల ఫలితంగా నెలకొల్పిన ఇండియన్ మ్యూజియంకు ఆశ్రయమార్పబడింది.

1819 వ సంవత్సరంలోనే మద్రాసులో ఒక మ్యూజియంను నెలకొల్పడానికి కృషిప్రారంభమైంది. లండను ఏషియాటిక్ సొసైటీకి సహాయ సంస్థ అయిన మద్రాసు లిటరరీ సొసైటి వారు మద్రాసులో ఒక ఆర్థిక భూగర్భ శాస్త్ర విషయకమైన మ్యూజియంను నెలకొల్పడానికి 1828 లో సన్నాహాలు ప్రారంభించారు. మద్రాసులో ఒక మ్యూజియంను నెలకొల్పడానికి అనుమతి యివ్వవలసినదిగా ఆ సొసైటీవారు 1843 లో ప్రభుత్వాన్ని కోరారు. మద్రాసులో ఒక సెంట్రల్ మ్యూజియంను నెలకొల్పడానికి తూర్పుఇండియాసంఘం పాలకవర్గం అనుమతి యిచ్చింది. తర్వాత బెంగుళూరు, బళ్ళారి, కోయంబుత్తూరు, కడలూరు, ఉదకమండలం, నిజింద్రాబాదు, మంగళూరు, తిరుచినాపల్లిలలో స్థానిక మ్యూజియంలు యేర్పాటు చేయబడ్డాయి.

బొంబాయిలో ఒక మ్యూజియమును నెలకొల్పాలని ఆలోచన 1849 లోనే కలిగింది. 1851లో లండనులో జరిగిన అఖిల వస్తుప్రదర్శనం యిందుకు తగిన ప్రోత్సాహాన్ని కలిగించింది. డాక్టర్ బుయా ధర్మనూ అని బొంబాయిలో ఆర్థిక ఉత్పత్తుల మ్యూజియంలు నెలకొల్పబడ్డాయి 1863 లో లక్నో, నాగపూరులలో మ్యూజియంలు నెలకొల్పబడ్డాయి. బెంగుళూరులోని మైసూరు ప్రభుత్వ మ్యూజియం 1865 లో స్థాపింపబడింది. 1874 లో, మధురలోను, 1875 లో రాయపూరులోను, 1888 లో రాజకోట్‌లోను, తర్వాత కొలది సంవత్సరాలకు శ్రీనగర్ లోను మ్యూజియంలు ఏర్పాటు చేయబడ్డాయి. యంలుఏర్పాటుచేయబడ్డాయి. 1887 లో బరోడా మ్యూజియంకు శంకుస్థాపన చేయబడింది.

ప్రభుత్వ ప్రోత్సాహం

1887 వ సంవత్సరంలో జరిగిన విక్టోరియా రాణి స్వర్ణోత్సవాలు భారత దేశంలో మ్యూజియంల పురోభివృద్ధికి క్రొత్త ప్రోత్సాహాన్నిచ్చాయి. ఈ సందర్భంలో క్రొత్తగా అనేక మ్యూజియంలు నెలకొల్పబడ్డాయి. ముద్రాసులోని విక్టోరియా టెక్నికలు ఇన్స్టిట్యూటు కలకత్తాలోని విక్టోరియా మెమోరియల్ హాలు జైపూరు, ఉదయపూరు, రాజకోట, విజయవాడలలో మ్యూజియంలు నెలకొల్పబడ్డాయి.

కర్జను ప్రభువు హయాంలో భారతదేశంలో మ్యూజియంల అభివృద్ధికి ప్రశంసనీయమైన కృషి జరిగింది. అప్పుడు భారత ప్రభుత్వ పురావస్తుశాఖ డైరెక్టరు జనరలు సర్ జాన్ మార్షల్ ప్రదర్శించిన ఉత్సాహంకూడా అందుకు తోడ్పడింది.

సర్ జాన్ మార్షల్ కృషి ఫలితంగానే పది సంవత్సరాల కాలంలో అజ్మీర్, బార్‌పాచా, చాంచా, జోధ్‌పూర్, భాజురాహో, గ్వాలియర్, బీజాపూర్, ధాకాలలో మ్యూజియంలు నెలకొల్పబడ్డాయి. సారనాథ్, నలందా, తక్షశిలలోపురావస్తు సంపదకు సంబంధించిన మ్యూజియంలు, న్యూఢిల్లీలో కేంద్రఆసియా పురావస్తుకేంద్రం నెలకొల్పబడ్డాయి. కర్జన్ ప్రభువు కృషి ఫలితంగా బెంగాలులోని మాల్డా, ఆగ్రాలోని తాజ్ మహలు, ధార్, పెషావర్‌లలో మ్యూజియంలు స్థాపించబడ్డాయి. బొంబాయిలో ప్రిన్సు ఆఫ్ వేల్సు మ్యూజియంనునెలకొల్పాలనే ఆలోచన 1904 లోనే కలిగింది. ప్రభుత్వం శ్రీ కర్సాయి ఇబ్రహీంలాంటి పోషకులు యిచ్చిన విరాళాలతో ఆ మ్యూజియం 1914 లో స్థాపించబడింది.

మ్యూజియంల పురోభివృద్ధి శరవేగంతో కొనసాగుతున్న యీ ఘట్టములో వివిధ సంస్థానాలు తమ తమ ప్రభుత్వ శాఖలు సేకరించిన వస్తువులతో సదనపల్లి థియోసాఫికల్ కాలేజి మ్యూజియం యేర్పాటు చేయబడింది. సెయింట్ జేవియర్ కళాశాలలోని భారతీయ చారిత్రక పరిశోధన సంస్థయొక్క మ్యూజియం రివరెండు హెచ్. హిరాస్‌కృషి ఫలితంగాయాభాందింది. భారతదేశంలోని ప్రముఖ కళాశాలలో ప్రత్యేక మ్యూజియంలేని కళాశాల లేదనే చెప్పవచ్చును. ఇంజనీరింగు మ్యూజియంలో వైద్యశాస్త్రములోని వివిధ విషయాలకు సంబంధించిన మ్యూజియంలు వున్నాయి.

డెహరాడూన్‌లోని అటవీ విజ్ఞాన కళాశాలలో వనవిజ్ఞానం, కలప, అటవీ ఉత్పత్తులు మొదలైన విభాగాలతోకూడిన మ్యూజియం లున్నాయి. డెహరాడూన్‌లోని వనవిజ్ఞాన పరిశోధనా సంస్థ, వన విజ్ఞాన కళాశాలలోని మ్యూజియంలో ఒక్క భారత దేశంలోనే గాక ఆసియా కంతటిలోకి ఉత్తమమైనది.

కేవలం పారిశ్రామిక సంస్థలచేత అభివృద్ధి చేయబడిన మ్యూజియంలు కూడ వున్నాయి. పూనాలోని లార్డు రీడింగ్ మెమోరియల్ ఇండస్ట్రియల్ మ్యూజియం 1868 లో నెలకొల్పబడింది. అది పూనాలో జరిగిన భారతీయ కళావస్తు ప్రదర్శనం ఫలితంగా ఆవిర్భవించినదేమ బ్రహ్మాండమైన మ్యూజియంగా అభివృద్ధి చెందింది. అహమ్మదాబాదులో 1940 లో శ్రీ గోతమ శరభాయ్ కాలికో వస్త్రాల మ్యూజియంనునెలకొల్పారు.

దక్షిణాదిన అనేకప్రఖ్యాత దేవాలయాలలో మ్యూజియంలు ఏర్పాటు చేయబడ్డాయి. తంజావూరులోని బృహదీశ్వర దేవాలయంలోని రాజా మ్యూజియం శ్రీ రంగం దేవాలయంలోని మ్యూజియం మధుర మీనాక్షి - సుందరేశ్వర దేవాలయంలోని, మ్యూజియం పేర్కొనదగ్గవి. తంజావూరు దేవాలయ మ్యూజియంలో శిలా, లోహ వస్తువులు, మిగిలిన కోట్ల దంతపు వస్తువులు వున్నాయి.

పురావస్తు శాఖ వారి కృషి

మ్యూజియంలు మొదట్లోస్థాపించబడినప్పుడు, ముఖ్యంగా భూగర్భ సంపద, జీవశాస్త్ర సంపదకు సంబంధించిన వస్తువులే సేకరించబడ్డాయి. కానింగు ప్రభువు ఉత్తర భారతదేశంలో పురావస్తు శాఖను నెలకొల్పిన తర్వాత జనరల్ కనింగ్ హామ్ ఆశాఖాధిపతిగా నియమించబడిన తర్వాత, మ్యూజియములలో పురావస్తుసంపదకు స్థానం లభించింది. మ్యూజియంల పురోభివృద్ధి కృషికి సర్ మార్టిమర్ వీలర్ 1945 లో ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటు చేశారు. 1949 లో న్యూఢిల్లీలో భారత జాతీయ మ్యూజియము ఏర్పడడంతో రంగం ఈ లో క్రొత్త శకం ప్రారంభమైంది.

న్యూఢిల్లీలోని ఆధునిక చిత్రకళాఖండాల జాతీయ ప్రదర్శన కేంద్రం, భారతీయ ఆధునిక చిత్రకళాఖండాలను ప్రదర్శించడానికి ఏర్పాటు జేయబడిన జాతీయ మ్యూజియం. మొగలుల కాలంనాటి చిత్రకళ, అజంతా కుడ్యచిత్రాలు విజయ గరసా మాజ్యంనాటి చిత్రకళను వివరించే అమూల్య చిత్రాలు అందులో ప్రదర్శింపబడ్డాయి. భారత ప్రభుత్వం పురావస్తుశాఖ వారు సేకరించిన వస్తుసంపదను మ్యూజియంలకు యిస్తూవుంటారు. భారతదేశంలోని ముఖ్యమైన మ్యూజియాలన్నీ భారత ప్రభుత్వ పురావస్తుశాఖవారి సహకార, ప్రోత్సాహాలతో వర్ధిల్లుతున్నాయి.

"విజయదశమి"

శ్రీ టి. శ్రీనివాస్

నాటి ద్వాపర యుగములో నడిచినట్టి
ఘోర రణమున 'క్రూరత' క్రుంగి పోవ
నరుని ఎదలో 'పవిత్రత' కారలినట్లు
వెలసె ఈనాడు అందాల 'విజయదశమి'

పాండవేయుల అజ్ఞాత వాసమట్లు
ధర్మమే పాంచి, వైరి విధ్వంసమునకు
పూనుకొన్నట్లు వచ్చె ప్రఫుల్ల వదన
యైన 'విజయదశమి' పూర్ణఘృణవహించి

అటకిరీటి శంఖధ్వానమదిగా భూన-
భోంతరాళ రణించె, సుస్వాంత మఖర
న్యాండనంబెక్కి- వచ్చునా నవ్యసాచి
యట్టు లేతెంచె 'విజయ' సౌహార్ద మొప్ప.

బాలురెల్లరు గీతాలు పాడుకొంచు
'దసర పండుగ' శోభా విధానములర
తిరుగుచుండిరి హర్షాన తేలి తేలి
హిందువుల ధర్మ - శ్రీ పుత్రిలేయనంగ

తెలుగు దేశము ఏకమై తేజరిల్ల,
అలశతాంగినీ తూర్యనాద్యముల తోడ,
'పిన్న పెద్దలు' తరలిరి పన్నెదినము
లో శమీవృక్ష పూజావలోకనకయి.

'ధర్మజాదులు' శస్త్రాలు దాచుకొన్న
ఆశమీవృక్షపూజనలైన పిదప
గొను ప్రతిజ్ఞను "కుటిల తంగూలదన్ను,
ధరణి ప్రేమను పెదజల్ల" భరతపుత్ర!

ప్రణయ భాతము మీలోన పలుకరించ,
హృదయమును జేర్చి యద్దుమా! హృదయమునకు,
వేద కాలము నాటి 'సంప్రేమగరిమ'
వరలు దినములు వచ్చెను మరల ననగ,

'ప్రేమ సూత్రము' నూడిపెట్ట, నీమనస్సు
పావనము జేసి, ఆశమీ పత్రములను
పెద్దలకు నిచ్చి, పాదాల పేర్మి క్రొక్కి-
రమ్ము, శాంతికై, నీ హృదయమ్ము నిమ్ము.

అంధకవి, సూరదాసు

ఆంగ్లంలో మిల్టన్‌వంటిప్రతిభకల భారతీయ కవి సూరదాసు. కాని సూరదాసు అంధుడు. హిందీ వాఙ్మయంలో 16వ శతాబ్దియందు ఉత్పన్నమైన వ్రజభాషలోని భక్త కవుల్లో సూరదాసు అగ్రగణ్యుడు.

అయితే, సూరదాసు పుట్టంధుడు కాడు; కొన్నాళ్ళకు అంధుడయ్యాడు. ఎందుకయ్యాడన్న విషయం మీద పలువురు పలుతీరుల చెబుతారు. ఒక కథ మాత్రం ఇలా తెలుపుతుంది-

చింతామణితో ఆయన అతులిత భోగ సామ్రాజ్యాన్ని అబ్బన జూరగొన్నాడు. ప్రేమమీద, ఇంద్రియ లౌల్యంమీద సూరదాసుకు మమత నశించింది. ఆ జీవితాని! స్వస్తి చెప్పి గొన్నాళ్లకు సన్న్యసించి వేదాంతి అయ్యాడు. అప్పటినుంచీ మాధుకరాన్నం మీదనే జీవిస్తూ వచ్చాడు. కాని- ఒకనాడు మామూలుగా సూరదాసు భిక్షకు వెళ్ళాడు. ఒక వనిత భిక్ష పెట్టడానికి వాకిట్లోకి వచ్చింది. ఆమె అపురూప సౌందర్య వతి. ఆమెను చూచిన సూరదాసుకు మనస్సు కించిత్తు చలించింది. మృదువైన భాషణతో అబ్బురంగా ఆమెను రెండు సూదులు తెమ్మన్నాడు. ఆమె తెచ్చియిచ్చింది. ఆ రెండు సూదులతో తన కనుగ్రుడ్లు తాను పెరికి వేసుకున్నాడు. "నాకీ నేత్రాలుండరాదు. ఇవి పాప దృక్కులు గలవి. నన్ను ప్రాపంచిక భోగాల వైపునకు ఆకర్షిస్తున్నాయి. ఇంద్రియాలకులోంగదీస్తున్నాయి"- ఈ భావంతో సూరదాసు కళ్ళు పీకి వేసుకున్నాడు.

ఆ రకమైన ఆధ్యాత్మిక జాగృతి కలిగి సూరదాసు తన దృష్టినే త్యాగం చేశాడు. తన కావ్యభావనా దృష్టిద్వారా ప్రపంచానికి క్రొత్త వెలుగురేఖ నివ్వాలను కున్నాడు. ప్రఖ్యాత గాయకుడు తాన్‌సేన్ ఒక పర్యాయం సూరదాసును గురించి ఇలా అన్నాడు: "భగవంతుని స్తోత్రం చేసే తన మధురాతి మధుర కవితా గానంద్వారా విష్ణు చింతన సంతరించుకొని అలౌకిక విజ్ఞానాన్ని సాధించి సూరదాసు ఈప్రపంచాన్నే ముంచెత్తివేసేమమత్వాన్ని కామాన్ని పాపమేఘాలను విచ్ఛిన్నంచేయగలిగాడు."

తాను చూడలేని మనోహరాకృతులను గురించి సూరదాసు లలిత లలితంగా గానం చేశాడు. ఆయన ఒక గీతంలో కృష్ణుని గూర్చి సకియతో ఒక గోపికచేత ఇలా అనిపిస్తాడు:

"ఖంజన్ వైన రూప రసమాతే
అతిశయ్ భారం చపల అనియారే
పల్ పింజారా ననమాతే
బసే కహలా సోయీ బాత్ సఖీ,
కహీరహేఇహాకిహీ నాతే."

ఈ కళ్ళు ఖంజన పక్షి అందం
లావణ్యం పుణికి
పుచ్చుకున్నాయా - నాథు!
నేత్రాలవలె-
సౌఖ్యమయంగా, సౌందర్యంతో
స్వచ్ఛంగా

అల్పకాల శిక్షణ ప్రణాళికానంతర

(3 వ పేజి తరువాయి)

ప్రభుత్వ బాధ్యత కేవలము సాధారణ మానవులను రక్షించడమే కాదు; అక్రమ మార్గాలను అవలంబించినవారినికూడ సక్రమపథాలో ఉంచడంకూడ ప్రభుత్వపు గురుతర బాధ్యత. లేకున్న వీరు దేశ పురోగమనానికి చాల ఆటంకంగా పరిణమిస్తారు. స్వాతంత్ర్యం పొందిన నాటినుండి మన ప్రభుత్వం కేవలం కార్యకర్త కళాఖాగానే రాణించడము లేదు. మన ప్రభుత్వ దృక్పథము శ్రేయోరాజ్య సంస్థాపన. తత్ శ్రేయోరాజ్యస్థాపన కొరకే ప్రభుత్వం యిలాంటి కార్యక్రమాలలో గత ఐదేండ్ల నుండి శ్రద్ధ వహిస్తున్నది. కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు యీ విద్యాలయమును నడుపుటకు బాధ్యత వహించుట ముదావహమైన విషయము. మాకు, సంస్థకు గల పరిస్థితులు వేరైనా, దృక్పథం మాత్రము ఒక్కటే. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో లగ్నమైన కొందరు వ్యక్తులు దుర్ప్రవర్తనలకు లోనాట విచారకరమైన విషయం. నారు అట్టి ప్రవర్తలనుండి దూరము వుండురుగాక! ప్రభుత్వం సాంఘిక సంక్షేమ కార్యకలాపాలపైఅత్యంత శ్రద్ధాసక్తులను గలిగి సహకరించుటకు సిద్ధంగా ఉన్నది. ఈ సంక్షేమ రంగంలో సుశిక్షితులైన వ్యక్తులకు తయారించుటకు సంకల్పించిన ఢిల్లీ సాంఘిక సంక్షేమ విద్యాలయాధికారులు ధన్యులు. సాంఘిక కార్యకలాపాలద్వారా మన దేశంలో గల నిరక్షరాస్యతను నిర్మూలించుటను ఏకైక మార్గం దేశభక్తిద్రోహిని, నిరక్షరాస్యతను, నైతిక పతనావస్థ పరిస్థితులను రూపుమాపనంతవరకు దేశం సర్వతోముఖాభివృద్ధిని పొందజాలదు. ఈ బాధ్యతను మీరు, మేము, ప్రభుత్వం, ప్రజలే నిర్వహించవలసియున్నది.

పండగ సంబరం

"మరీచి"

విజయదశమి వినోదాల్లో
మునిగిపోయే నన్ను
గతకాలపు చరిత్ర చెప్పి
విసిగిందకండి నన్ను.
ఎన్నో దశాబ్దులాయె
వినోదాల విడిచిపెట్టి
ఈనాడైనా హాయిగ
బ్రతకనివ్వండి నన్ను
ఏనాడో మాయమాయె
మనసులోని కోరికలు
ఏనాడో అంతరించె
సౌఖ్యాలలోని కలలు
గత కాలం మళ్ళి రాదు
భవిష్య తెల్లుంటుందో
ఈనాడైనా హాయిగ
బ్రతకనివ్వండి నన్ను
గత కాలపు చరిత్ర చెప్పి
విసిగిందకండి నన్ను.

యీ నాట్యం చేసే నేత్రాలు
ఈ బందిఖానాలో ఉండ నిరాకరిస్తున్నాయి.
అవి అంటాయి: 'ఎందుకున్నా మిక్కడ'
ఓనభ! మన జీవితాధినాథుడైన
ఆప్రేమమయిని వద్దకుపోదాం.
మరో వంక సూరదాసుకు తన అంధత్వంకూడా జ్ఞప్తికి ఉంటుంది. భగవంతుని సర్వశక్తి మత్తను గూర్చి వైభవాన్నిగూర్చి ఇలాగానం చేశాడు:
"భరోసో దృఢ ఇతా చరణనకే తేరే
శ్రీ వల్లభ నఖచంద్ర ఛటాబిన్,
సబ్ జగ్ మాంఝు అంధేరే.
సాధన ఔర్ నహీయా కలిమే
జాసో హెూతనిబేరో
'సూర్' కహా కహే ద్విధ అంధేరో
బీనా మోలకోచేరో."
నేను త్వత్పదాశ్రితుడ ప్రభూ!
నాకు నీపాదసాక్షి, విశ్వాసముంది.
శ్రీ వల్లభుని నఖ చంద్ర రుచులు
లేకుంటే
యీ ప్రపంచమే నాకు చీకటి.
ఈ కలియుగంలో యీకాళ
యుగంలో
పాపిని పరిరక్షించేమరోసాధనంలేదు.
రెండువిధాలా అంధుడైన సూరదాసు
ఇంతకన్న ఏమంటాడు? అతని
ఏకలవ్య శిష్యుడను.

—పి. సి. ఆర్య

★ వారఫలములు ★

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

14-10-1956 ఆదివారమునుంచి 20-10-56 శనివారము వరకు.

గ్రహగతి: వృషభములో శుక్రుడు- సింహములో గురు, శుక్రులు- కన్యలో బుధుడు 16 వరకు రవి. తులలో 16, నుంచిరవి, వృశ్చికములో శని, రాహువులు- కుంభములోకుజుడు- మకర, కుంభ, మీన, మేషములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము లాభనులో ప్రారంభమయి సుఖాంతమవుతుంది. జయప్రదమైన కాలము, సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. విలువగలసొమ్ములు కొంటారు. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని ప్రమాదము, దుఃఖము సంప్రాప్తమవుతవి- 16 వరకు శత్రుజయము 17 నుంచి అనారోగ్యము. 14,15,16, 20 తేదీలుమంచివి, అశ్విని-విచిత్ర కార్యదర్శనము- 14 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 18బంధుదర్శనము మృదుమధురపదార్థ భక్షణము ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తుసందర్శనము. భరణి-రాజకీయగోష్ఠి 14 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము, 18 బంధుదర్శనము దూర వార్తాశ్రవణము 19 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము- కృత్తిక- వంచకులైన మిత్రులవల్ల మోసము- 14 బంధుదర్శనము, ధనవిషయమైప్రయత్నము 15 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము- 19 బంధుదర్శనము నాట్యదర్శనము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము.

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పా.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలము, కాని దంగుగలు, ధననాశము, విదువనివ్యయము సంభవించుతవి- దరిద్రదశ, ద్విగుణీకృతమైనభీతి సంప్రాప్తమవుతవి, 16 వరకు చిత్తచాంచల్యము- 17 నుంచి శత్రునాశము, 15,16 తేదీలు మంచివి- రోహిణి- కించిద్ధనలాభము- 15 బంధుదర్శనము ధనలాభము- ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష- 19 బంధుదర్శనము శుభవార్తలనువినుట 20 ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి- మృగశిర-రాజకీయ వ్యవహారభీతి, 15 బంధుదర్శనము స్వకార్యానుకూల్యం 16 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 20 బంధుదర్శనము అన్యస్థలసమాగమము ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈవారమువ్యయముతోప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది, సుఖము త్రిగుణముగా ఉంటుంది, శుభప్రాప్తి యుండగలదు. కాని ఆపదసూచనలు, క్లేశము, విదువనివ్యయము మోపుఅవుతవి- 16 వరకు లోకులదృష్టిలో చులకనయగుట, 17 నుంచి చిత్తచాంచల్యం 18,19 తేదీలుమంచివి- ఆర్ద్రా-క్రయవిక్రయ మూలక ధనలాభము- 16 బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము- 20 బంధుదర్శనము మానసోల్లాసము- పునర్వసు- కల్యాణాది విభవసందర్శనము 16 బంధుదర్శనము మనోదౌర్బల్యము 17 ఇష్టమిత్రగోష్ఠి నీచకార్యప్రీతి.

కర్కటకము:

పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. లాభకరమైనకాలము, అదృష్టలక్షణములున్నవి. సుఖము ఎడతెగకుండాఉంటుంది. కానివ్యయముఅవిచ్ఛిన్నముగాఉంటుంది- భయము హాని, పీడ సంప్రాప్తమవుతవి- 16 వరకునంపద 17 నుంచి లోకుల చూపులో చిన్నతనము. 14,20 తేదీలు మంచివి- పుష్యమి- నూతనకార్యారంభము 17 బంధుదర్శనము పుణ్యకర్మాదరణ- ఇష్టమిత్రగోష్ఠి మందబుద్ధి, ఆశ్లేష- మిత్రజనసహాయము: 17 బంధుదర్శనము చంచలమనస్సు 18 ఇష్టమిత్రగోష్ఠి దపలత్వము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది ధనలాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది- ఆరోగ్య మొకవంక అనారోగ్యమొకవంక ఉంటవి- ఇంటా-బయటా కలహములు, త్రిప్పట 16 వరకు భీతి- 17 నుంచిసంపద, మఖ-స్వాధికారాభివృద్ధి, 14 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము, 18 బంధుదర్శనము దేవతాభక్తి, ఇష్టమిత్రగోష్ఠి పుణ్యకథాశ్రవణము, పుబ్బ- మిత్రజననల్లాపము 14 బంధుదర్శనము కాలాతిక్రమణభోజనము, ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట, 18 బంధుదర్శనము సత్కథా శ్రవణము, 19 ఇష్టమిత్రగోష్ఠి ప్రయాణము- ఉత్తర- నీచజనసేవ్యహము- 14 బంధుదర్శనము రాజవార్తాప్రసంగములు 15 ఇష్టమిత్రగోష్ఠి నిర్హేతుక శత్రుత్వము 19 బంధుదర్శనము, సంచారము- ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

కన్య:

ఉత్తర 2, 3,4 పా.
హస్త, చిత్త, 1, 2 పా.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- సంపత్ప్రదమైన కాలము- ఐశ్వర్యయోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ధనలాభము,సుఖము ఎడతెగకుండాఉంటవి- కాని, కలహము నిర్బంధము, దుఃఖముఉంటవి. 16 వరకు చలనము 17 నుంచిభీతి- 15, 16,17,18 తేదీలు మంచివి- హస్త- బంధు స్నేహసహాయములు. 15 బంధుదర్శనము- ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి లాందరపనులు. 19 బంధుదర్శనము క్రయవిక్రయ నిపుణత్వం- 20 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము- చిత్త-యత్నీకృత కార్యాలస్యము, 15 బంధుదర్శనము మధురపదార్థ భక్షణము. 16 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము. 20 బంధుదర్శనము నాట్యదర్శనము ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము.

తులు:

చిత్త 3,4 పా, స్వాతి,
విశాఖ 1, 2 , 3 పా.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలం లాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది- కాని ఆరోగ్యము బాగుండదు, కలహము, హాని, కపటతంత్రములు, కీడు సంభవించుతవి. 16 వరకువ్యయము. 17 నుంచి చలనము. 17, 18, 19 తేదీలుమంచివి- స్వాతి- రాజకీయ వ్యవహారాటంకము. 16 బంధుదర్శనము అధికవ్యయము ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 20 బంధుదర్శనము ధనలాభము విశాఖ-రాజకీయ వ్యవహారజయము16 బంధుదర్శనము కలిసివచ్చిన పనిచేయుట, 17 ఇష్టమిత్రగోష్ఠి తొందరమాటలు.

వృశ్చికం:

విశాఖ 4 వ పా,అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ధననష్టము, అవమానము, ఆపద, భయాందోళనలు, శత్రుభయము సంభవిస్తవి. ఇట్లున్నా సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- 16 వరకు ఆరోగ్యము 17 నుంచి వ్యయంజాస్తి. 14, 20 తేదీలుమంచివి- అనూరాధ-నష్ట ధనప్రాప్తి- 17 బంధుదర్శనము కఠిన సంభాషణ ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము- జ్యేష్ఠ-మహామహులమైత్రి 17 బంధుదర్శనము, సాధుజననందర్శనము 18 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ వివాద.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పా.

ఈవారమువ్యయముతోప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము. శత్రువులు నశించిపోతారు. సంతానశ్రేయస్సు ఒనగూడుతుంది. స్త్రీలాభము కలుగుతుంది, సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- కానిశోకము, హాని సంప్రాప్తమవుతవి- 16 వరకు కార్యజయము 17 నుంచి ఆరోగ్యము, 15, 16 తేదీలు మంచివి, మూలనూతన కార్యనిర్మాణము. 14 ఇష్టమిత్రగోష్ఠి వ్యయము 18 బంధుదర్శనము నీటికినంబంధించిన వస్తులాభము ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. పూర్వాషాఢ- ప్రయత్నముతో కార్యసాధనము, 14 బంధుదర్శనము ధనసిక్కచ్చి, ఇష్టమిత్రగోష్ఠి అకాలభోజనము, 18 బంధుదర్శనము శ్వేతవస్తులాభము. 19 ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు. ఉత్తరాషాఢ- ఆకస్మిక ధనవ్యయము. 14 బంధుదర్శనము సత్పురుష సహవాసము, 15 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 19 బంధుదర్శనము వర్తకజనస్నేహము. ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

ఈవారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది, లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని, హాని, భీతి, కార్యవిఘ్నము, క్లేశము సంప్రాప్తమవుతవి- వ్యయము ఎడతెగకుండా ఉంటుంది. 16 వరకు దరిద్రదశ 17 నుంచి కార్యజయము, 17,18 తేదీలు మంచివి. శ్రవణం-విచిత్ర వస్తులాభము. 15 బంధుదర్శనము మధురపదార్థ భక్షణము, ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేకజ్వరము. 19 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట, 20 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ. ధనిష్ఠ-భృత్యజనసన్మానము. 18 బంధుదర్శనము రాజజనసల్లాపము, 16 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 20 బంధుదర్శనము నవీనకార్యప్రయత్నములు. ఇష్టమిత్రగోష్ఠి శుభవార్తలనువినుట.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూర్వాభాద్ర 1,2,3 పా.

ఈవారము వ్యయముతో ప్రారంభమయిలాభముతో అంతమవుతుంది. సంతోషమొకవంక- ఖేదమొకవంక ఉంటూఉంటవి. ఆరోగ్యప్రదమైన కాలము కానిభీతి, క్లేశము. హాని సంప్రాప్తమవుతవి. 16 వరకు అనారోగ్యము 17 నుంచి దరిద్రదశప్రారంభమవుతుంది. శతభిషం- ధనవిషయమై ప్రయత్నము. 16 బంధుదర్శనము అమితాహారభక్షణము, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము, 20 బంధుదర్శనము ధనలాభము. పూర్వాభాద్ర- నాటకాది చిత్రవిచిత్రముల యందాసక్తి. 16 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము 17 ఇష్టమిత్రగోష్ఠి కలహము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పా,
ఉత్తరాభాద్ర, రేవతి

ఈ వారము ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యము కుటుంబపీడ, క్లేశములు, సంప్రాప్తమవుతవి. వ్యసనమునంతాపము సంభవించగలవు, ఇట్లున్నా సుఖమునకు లోపంఉండదు. 14,18 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- యత్నీకృత కార్యదీక్ష 17 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్రగోష్

అదిగో చూడండి!

నిర్మాలిన్యమునకు చిహ్నం!!

దక్కన్ జ్యోతి!!!

THE DECCAN FLOUR MILLS LTD
LIGHT of DECCAN

శ్రేష్ఠమైన మైదా, రవ్వ, స్పెషల్ సోజ్జ, మంచి పిండి.

ది దక్కన్ ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్

బొరంగాబాద్ - (ద)

అమ్మకపు ఏజెంట్లు { హైద్రాబాద్ & సికింద్రాబాద్ } మెనర్స్: కె. ఎస్. మహేంద్రసింగ్ 667 ముక్తార్ గంజ్, హైదరాబాద్ (ద) ఫోన్. 4628.

కర్నూల్: మెనర్స్: కానుల వెంకటతిమ్మయ్యశెట్టి.

(A. A.)

పనిచేయుటకు

శక్తి

బలము అనగా పనిచేయుటకు శక్తి, రెండవ పంచవర్ష ప్రణాళికయొక్క ఆశయములు హద్దు మేరకు సిద్ధింపబడవలెనంటే భారతదేశమునకు తాను పొందగలిగిన శక్తి అంతయు అవసరమైయున్నది. శక్తి పద్ధతి అంతట్లోను కావలసినంత వర్తక సంబంధ శక్తి భాగము — అనగా, బొగ్గు, విద్యుచ్ఛక్తి, నూనె ఈ భారత దేశంలో ఇంకనూ చాలా తక్కువ. ఐనప్పటికి, అది, దూరపు గ్రామ ప్రాంతాలందు సహితము సంప్రదాయకమైన జీవిత పద్ధతులు, మార్గాలలో సంబంధము గలిగి యుండుటకు ప్రారంభించుచున్నది.

భారతదేశంలో వర్తక సంబంధ శక్తి విధానానికి నూనె వల్ల జరుపబడిన సహకారం, 1948 నుంచి 100% హెచ్చింది. శక్తిలభించుటకు నూనె చాలా సులభంగా అనుకూలించు మూలాధారమైయున్నది... అది, నిజంగా, సులువుగా వాడబడు రూపంలోనున్నట్టి 'జమకూర్చబడిన శక్తి'. దానిని పంపిణీ చేయునట్టి ఒక సంస్థను విస్తరింపజేసి, నడుపుచుండుట మాపని, అట్టి సంస్థ నూనెలోని శక్తిని దేశమందలి అన్ని ప్రాంతాలకున్ను చవకగాను, నిరాటంకంగాను, చాలినంత మొత్తాలుగాను, ప్రసరింప జేయగలదు,



ఒక్కదినంలో 7 బిల్లుల ఆమోదం

వేగంగా రాష్ట్ర అసెంబ్లీ కార్యక్రమం కొనసాగింపు

హైద్రాబాద్, అక్టో 12

హైద్రాబాదు శాసనసభలో నేడు అతివేగంగా కార్యక్రమం సాగిపోయింది. నేడు మాత్రమే 7 బిల్లులు ఆమోదించబడ్డాయి

ప్రస్తావనయిన బిల్లులు: హైద్రాబాద్ స్టేట్ సప్లిమెంటరీ అప్రాప్రియేషన్ బిల్లు, హైద్రాబాద్ స్టేట్ ఎక్సైస్ అప్రాప్రియేషన్ (1952-53) బిల్లు, జిల్లా మున్సిపాలిటీల బిల్లు, కోర్టు ఫీజుల సవరణబిల్లు, మునీ రెవెన్యూ సవరణబిల్లు, హైద్రాబాద్ మునీ తెండర్స్ (కెపిటిటీ ఆఫ్ టైడ్ సైన్స్) బిల్లు హైద్రాబాద్ అన్మ్యాన్ లీవ్స్ బిల్లు.

రు. 3,72 వేల అదనపుడిమాండ్లు

శాసనసభ మంజూరి

హైద్రాబాద్, అక్టో 12

హైద్రాబాద్ శాసనసభ నేడు స్థానిక స్వపరిపాలన, విద్య, వైద్య, ఆరోగ్య, గ్రామీణపరిపాలనాశాఖల శాఖాపరమైన డిమాండ్లు రు. 3,72,980 లను గ్రాంటు చేసింది. స్థానిక స్వపరిపాలన, విద్యాశాఖలకు రు. 2,23,000, వైద్య, ఆరోగ్య, గ్రామ పునర్నిర్మాణ శాఖలకు రు. 1,49,980 మంజూరీ చేయబడింది.

సౌరాష్ట్రలో అట్లీ దంపతుల పర్యటన

జామ్‌నగర్, అక్టోబర్ 13

నిన్న ఉదయం బొంబాయినుండి సౌరాష్ట్రలో రెండురోజులు పర్యటించుటకై జామ్‌నగర్‌కు అట్లీ దంపతులు వెళ్ళారు. వీరికి సౌరాష్ట్ర రాజప్రముఖ్ ముఖ్యమంత్రి పారిఖ్ తదితరులు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

గ్రామీణ పరిశ్రమల ప్రాముఖ్యం

ప్రాంతీయ సమాజాభివృద్ధి చర్చాగోష్ఠి సూచనలు

జునాగఢ్, అక్టోబర్ 13

జునాగఢ్‌లో జరిగిన ప్రాంతీయ సమాజాభివృద్ధి చర్చాగోష్ఠిలో సభ్యులు గ్రామీణ పరిశ్రమలను గూర్చి కూలంకషంగా చర్చించారు. ప్రతినిధులు అయిదు బృందాలుగా ఏర్పడి, అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన వివిధాంశాలను గురించి విడివిడిగా చర్చలు సాగించారు. చర్చాగోష్ఠి సోమవారంనాడు ప్రారంభమయింది.

గ్రామీణ శ్రాంతంలో ఏయేరకం వస్తువులు విరివిగా అమ్ముడు పోతాయనుకుంటే ఆ రకం పరిశ్రమలను మాత్రమే నెలకొల్పాలనీ, వృత్తి కళ్ళకు కొన్ని యితర రకాల పరిశ్రమలను స్థాపించినప్పటికీ మొత్తం మీద గ్రామీణ పరిశ్రమలు స్వయం పోషకత్వాన్ని సాధించేటట్టు చేయడం అవసరమనీ, గ్రామీణపరిశ్రమల పరిశీలకబృందం అభిప్రాయపడింపమందు ప్రయోగాత్మకంగా కొన్ని పరిశ్రమలను ప్రారంభించి సాంకేతికంగా ఆర్థికంగాను అవి ఎంతవరకు నిర్వహణ సాధ్యమయినదీ తెల్సుకోవాలనీ, ప్రభుత్వ సంస్థలు వీటికి సర్వవిధాలా దోహదం చేయాలనీ, సరసమయిన మరకులపై ఋణాలయిచ్చి, అవసరమయిన యంత్రసరంజామాను సమకూర్చాలనీ ఈబృందం అభిప్రాయపడింది.

రాష్ట్రప్రభుత్వ పరిశ్రమల శాఖలోనూ, జిల్లా స్థాయిలోనూ శాఖా స్థాయిలోను ప్రతినిధులను నియమించాలనీ, నిర్ణీత ప్రాంతాలలో ప్రతి పరిశ్రమకు ప్రత్యేక కార్యకర్తలను నియమించాలనీ వారు సూచించారు.

ఋణాల మంజూరు విషయంలో ప్రయోగాత్మక పథకాలకు ప్రాధాన్యం యివ్వాలనీ, వివిధ పరిశ్రమలకు తగినంతమందినిపుణులను తర్ఫీదు చేయడానికి వీలుగా శిక్షణ కార్యక్రమాన్ని పునర్వ్యవస్థీకరించాలనీ, పరిశీలకబృందం అభిప్రాయపడింది.

సాంఘిక సంక్షేమ మండలి వారి పథకాలను ముఖ్యంగా జాతీయ విస్తరణ కార్యక్రమ ప్రాంతాలలో అమలు జరపాలనీ జీతి వృత్తులను వ్యాప్తిలోకి తేవడం కన్న నిరక్షరాస్యతా నిర్మూలనం నిమిత్తం మహిళా సంస్థలు ప్రధానంగా కృషి చేయాలనీ, పరిశీలకబృందం సూచించింది. బ్లాక్, జిల్లా, అఖిల భారత స్థాయిలలో యువజన సంస్థలను ఏర్పాటు చేయాలని చర్చాగోష్ఠి అభిప్రాయపడింది. వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిచేసే నిమిత్తం ఒక ప్రత్యేక రైతు సంస్థను ఏర్పాటు చేయడం వాంఛనీయమని కూడా సభ్యులు అభిప్రాయపడినారు-

అభివృద్ధి కార్యక్రమాలనిర్వహణలో పంచాయతీలు ఎంతో ప్రముఖమయిన పాత్రను నిర్వహించవలసి ఉందనీ, సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపడంలో అన్న ఇతర గ్రామీణ సంస్థలు ఏజెన్సీలు పంచాయితీల ఆధ్వర్యాలలో పనిచేయాలనీ సభ్యులు అభిప్రాయపడ్డారు. చర్చాగోష్ఠికి అధ్యక్షతవహించిన సౌరాష్ట్ర అభివృద్ధిమంత్రి శ్రీ తరుభాయ్ ఆదానీ సమావేశాంతాన ప్రసంగిస్తూ వివిధ బృందాలు చేసిన సిఫార్సులనూ వాటి ప్రాముఖ్యాన్ని వివరించారు-

మరాట్వాడా కర్ణాటక ఎం.ఎల్.ఎ. స్థితి

శ్రీ దేశ్‌పాండే ఉపమానం

హైదరాబాద్, అక్టో 13

పెండ్లికూతురు తల్లిదండ్రులదగ్గర అత్తవారింటికి వెళ్ళేటప్పుడు ఒకవైపు విచారాన్ని తన నూతన జీవితమును గూర్చిన తలంపులతో ఆనందాన్ని రెండవవైపు ఏకకాలంగా అనుభవించగలదో హైద్రాబాదు రాష్ట్రం నుండి విడిపోతున్న మరట్వాడా కర్ణాటక ప్రాంతాల శాసనసభ్యుల స్థితి ఆవిధంగానే ఉన్నదిఅని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ. డి. దేశ్‌పాండే తన వీడ్కోలు ప్రసంగంలో పేర్కొన్నారు.

హైద్రాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలు ఇన్నాళ్ళుకలిసి ఉండి త్వరలో వీడిపోవడంటాన్ని ప్రస్తావిస్తూ ఇది బాధాకరమయిన విషయం కాగలదన్నారు.

లేఖలు

నాల్గవ తరగతి యొత్తివేత!

అయ్యా!

మచుపే పీపల్ వహోదు గ్రామ ప్రజలు చేయు విజ్ఞాపనయేమనగా మా గ్రామ సంఖ్య సుమారు 1200- ఇప్పటికి 8 సంవత్సరములనుండి ఒక ప్రాథమిక పాఠశాలఇద్దరుపంతుళ్ళు ఒక చప్రాసీయుండిరి- 60-65 మంది బాలురకు విద్య గఱపుచుండిరి. గత సంవత్సరము నాతిరుసాలు (రామన్నపేట)వచ్చి- చప్రాసీ అవసరము లేదని తగాదాలా చేసిరి. అయినప్పటికి బాలుర సంఖ్య తగ్గక యథాప్రకారమునడచుచుండెను. అదేమిగర్మ మోగాని యీసంవత్సరము పూర్తిగా 4 వ తరగతి యొత్తివేయవలసినదిగా శ్రీ నాతిరుగారు ఆజ్ఞాపించినారు-

ఇట్టిదేవేలమ్మ, నాగవరంల కొందరు వ్యక్తులు కొంత దురోధ్యేయగా జరిగినట్లు తెలియుచున్నది. నాగవరములో ముగ్గురు పంతుళ్ళు మరియు ఒక చప్రాసీయు నున్నారు- కాని చదువుకొను బాలుర హాజరీ సంఖ్య 31-32 మాత్రమే యున్నది-

మరియు బాలికా పాఠశాలయు గలదు- అందు ఇద్దరు పంతుళ్ళులు మరియు ఒక చప్రాసీయున్నారు. చదువుకొను బాలికల హాజరు సంఖ్య 12 గురు మాత్రమే, 60-65 బాలురు చదువుకొను చోటినుంచి పాఠశాలనాల్గవ తరగతి యొత్తివేసి 30-32 గురు బాలురు చదువుకొను చోటయుంచటము కడు శోచనీయము, కనుక ప్రభుత్వమువారు గమనించి యొప్పటి వలె మా గ్రామములో 4 వ తరగతి వరకు వుంచి మా బీద ప్రజల మన్నలను తడయుచుదురుగాకయని ప్రార్థించుచున్నాము-

ఇట్లు
గ్రామ ప్రజలు
పీపల్‌వహోదు, తా॥ రామన్నపేట-

భూకంప బాధితులకు కేంద్రం గ్రాంటు

పునరావాసానికై రు. 23 లక్షలు

రాజ్‌కోట్, అక్టో 13

భూకంపమునకు గురిఅయిన కచ్ ప్రాంతంలో పునరావాసానికై కేంద్ర ప్రభుత్వం రు. 23 లక్షల మంజూరు చేసినది. దీనిలో రు. 21 లక్షలు గృహనిర్మాణానికై ఖర్చుచేయబడుతవి. ఇండ్లు కట్టుకునేందుకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఇవ్వబడుతుంది. దీనిలో 25 భాగములు గ్రాంటుగాను, మిగతా 75 వంతులు అప్పుగాను ఇవ్వబడుతుంది.

అంజార్ నగరంలో ఇండ్ల మరమ్మత్తులకై ఒకటిన్నర లక్షలు ఖర్చు చేయబడుతుంది. ఇంకొక ఒకటిన్నర లక్షలు తమ తమ వ్యాపారాలు కోల్పోయినవారికి అప్పులుగా ఇవ్వబడుతవి.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్ళు)

సోమవారం, అక్టోబరు 15

ఉ॥ 6-50 సుప్రభాత్ (ర), 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ పండల శ్రీరామమూర్తి 7-45 క-వా, 8-00 ఆ వా, 8 15 హిం.వా, 8-30 గోవిందరావ్ దాస్తలే 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12 30 మహమ్మద్ సంగీత్ (ఎ.ర.), 12-50 మ-వా, 1-00 భజన్ (ర), 1-10 రాగమాలిక (ర), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 జానకీ ప్రసాద్, బృందం: భజన్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటక సంగీత పాఠం 6 00 పి. వి. వికల్: అష్టపదులు 6 15 జి. సత్యనారాయణ: తబ్లా ఏకతాళ్ 6-30 గ్రామసీమ అంశం గారడి హాస్య ప్రసంగము రామదాస్ కీర్తనలు: పి. వి. వికల్ వార్తలు అభిప్రాయాలు బజారుధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ వివరణవీధి సమీక్ష తరంగాలు: పి. వి. వికల్ 7-30 విజ్ఞాన శాస్త్ర పురోగతి సమీక్ష 7-45 నందుల శ్రీరామమూర్తి 8-15 ఎమ్ ఎస్ ఖాన్: భజన్ 8-30 జి. సత్యనారాయణ్: తబ్లా ఏకతాళ్ 8-45 జానకీ ప్రసాద్, బృందం: భజన్ 9-00 అ-వా, 9-15 ఉ-వా, 9-30 గోవిందరావ్ దాస్తలే 10-30 ప్రసార సమాప్తి.

ప్రథమ ప్రపంచ థియేటర్ మహాసభ

బొంబాయి, అక్టో 12

అంతర్జాతీయ థియేటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన ప్రథమ ప్రపంచ థియేటర్ మహాసభ అక్టోబరు 29 నుండి నవంబరు 2 వరకు జరుగుతుంది. దాదాపు 100 మంది ప్రతినిధులు, 23 ప్రాంతీయ కేంద్రాల ప్రతినిధులు హాజరవుతారు. బొంబాయి ఛీఫ్ జస్టిస్ ఎం-సి- చాగ్లా సభను ప్రారంభిస్తారు.

నేటిరాత్రి నేటిరాత్రి

ఏ. వి. యమ్. వారి

"చోరీ - చోరీ"

తారాగణం. నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, జానీవాకర్, ప్రాణ్, రాజ్‌మెహర, ఇందిరాబన్సాల్.

ప్రభాత్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్:

రేపు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

11 వ సంయుక్త వారము

అనుపమ వారి

'ముద్దుబిడ్డ'

(తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం,

అమర్ టాకీస్ చిల్‌కల్‌గూడ.

Cima.

4 వ సంయుక్త వారము

నేషనల్ ప్రొడక్షన్స్

"రక్త - కన్నీరు"

చిత్రా సికింద్రాబాద్. లక్ష్మీ వరంగల్

రేపు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

6 వ సంయుక్త వారము

మోహన్ సేగల్ వారి

"వ్యాధిల్లి"

తారాగణం:- వైజయంతిమాల, కిషోర్ కుమార్, జలీన్, నాజిర్ హుస్సేన్.

సంగీతము:-శంకర్ జైకిషన్. దర్శకత్వం:-మోహన్ సేగల్

లిబర్టీ హైద్రాబాద్. రాయల్ హైద్రాబాద్.

Trupix శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

పత్రికలు, ప్రేక్షకులచే పొగడబడినది.

ఉత్సాహము- బలవత్తరమైన సంభాషణలు- ఒకఉద్దేశముతో కూడిన కథ

ఆనందా వారి

మేలుకొలుపు

(తెలుగు)

తారాగణం: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, నరసింహారావు.

దర్శకత్వం: కె. యస్. ప్రకాష్ రావు.

సాగర్ ★ ప్యారమౌంట్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

చౌదరి వరంగల్. మోహన్ నిజామాబాద్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-30, 9-30 గం॥

రేపు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

ఫ్రియా విడుదల.

(Trupix)

నౌనెహాల్ గ్రైప్ సిరప్

పిల్లల కింది రోగాలలో ఉపయోగపడును.

- మలబద్ధకం
- అపచనం
- పాలపోయడం
- విరోచనాలు
- పండ్లు వచ్చుట
- యకృతమితిల్ల పెరుగుట
- నెరులభయపడుట
- నోరువచ్చుట
- సొట్టకారుట
- దాహం

నౌనెహాల్ చేబీటానిక్

పిల్లలకింది రోగాలలో ఉపయోగపడును.

- శారీరిక దౌర్బల్యం
- బాలక్షయ
- ఎముకలమెత్తలడుట
- చిగుళ్లవాయుట
- రోగానివారణా నంతర దౌర్బల్యం
- గజ్జి
- బొల్లివాపును
- నోరువచ్చుట
- పడిశము-చలి

అహమద్ అండ్ కంపెని

ఆంధ్ర పరమౌషధశాలలు బాదుషాపేట

హామదర్దవఖానా (ఆర్డ్) ఉస్మానియా ఫార్మసీ

ఫ్రూట్ బజార్ కార్నర్ శాఖ బాదుషాపేట

(1వ పేజీ తరువాయి)

చివరి నిమిషంలో తమప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు.

హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావు నేటిసాయంత్రం శ్రీగోపాల్‌రెడ్డిని, శ్రీసంజీవరెడ్డినిలు వరిచే వారిని రెవిన్యూమంత్రి రంగారెడ్డిగారి యింట కలుసుకొని విశ్రమించగా ఎన్నిక జరిగేటట్లు చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వ్యవసాయమంత్రి డా॥ చెన్నారెడ్డి శ్రీగోపాల్ రెడ్డి, తదితర ఆంధ్ర మంత్రులతో రాత్రివరకూ చర్చలు జరిపారు.

డా॥ ఎ. ఎం. ఖాన్ విజ్ఞప్తి

ఆంధ్రజాతీయ ముస్లిం మహాసభ అధ్యక్షుడు డా॥ ఎ. ఎం. ఖాన్ నేడొక ప్రకటనలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకునిగా శ్రీ నీలం సంజీవరెడ్డిని ఎన్నుకోవలసిందిగా ఆంధ్ర, తెలంగాణ కాంగ్రెసుశాసనసభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు. ముస్లింలకు శ్రీ సంజీవరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుగారలు చాల సేవచేశారని ఆయన పేర్కొన్నారు.

ఈ నెల 23 వ తేదీ యూనివర్సిటీ న్యాయ కళాశాల బిల్డింగుకు శంకుస్థాపన చేయడానికి అక్టోబర్ 22 వ తేదీన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ హైదరాబాదుకు వస్తున్నారు.

దసరా మహోత్సవం

నూతనఆచారాల ప్రవేశం

సికింద్రాబాద్, అక్టో 13

దసరా పండగ మహోత్సవ సందర్భంలో జంటనగరాల ప్రజలకు శ్రీరామభక్తమండలి, సికింద్రాబాదు వారుయీతడికిందివిధంగా శ్యాంశేస్తున్నారు: ఈసంవత్సరందసరా పండగ మహోత్సవము ప్రత్యేకముగా విశేషశోభతో జరుపబడును స్వస్తి శ్రీ దుర్ముఖి నామ సంవత్సర ఆశ్వయుజశుద్ధ విజయ దశమికి సరియగునది అక్టోబర్ 14, 1956 ఆదివారంరోజున పగలు 3గంటలకు శ్రీ వరసింహస్వామి మందిరం (సికింద్రాబాదు) నుండి శ్రీ రామలక్ష్మణ హనుమత్సహితముగా రథమునందు విరాజింపజేసి ఆ రథమును నగరం నది వీధులనుండి బ్యాండ్ భజంత్రీలు యుక్తంగా రామ్‌లీలామైదానమునకు (కర్బలా మైదాన్) తీసికెళ్లుటలో తీసుకొనివచ్చి అచట రావణ, కుంభకర్ణ, మేఘనాథుల విగ్రహములు సాయంత్రం ఆరు గంటలకు దహింపబడును. యావద్భారత దేశ రాష్ట్రాలలో యీ పద్ధతి అనాదినుండి అజాంలో ఉన్నది. కాపున జంటనగరాలలో గూడ ఇట్టి ఆచారమును ప్రవేశపెట్టనైనది ప్రజలందరుమాలో సహకరించి కార్యక్రమమును విజయవంతం చేయగలరని ఆశింపనైనది.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్.,

(స్థాపితం:- 1919)

హెడ్డాఫీసు: అపోలోవీధి, పోర్టు, బొంబాయి-1.

అక్టోబరు 19 శుక్రవారం నుండి

మా విజయవాడ బ్రాంచి

రామ్‌గోపాల్‌వీధి, నందు ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

త్వరలో

ఢిల్లీ బ్రాంచి తెరువబడును

యఫ్. కె. యఫ్. నారిమన్,

జనరల్ మేనేజరు.

రైల్వే సర్వీస్ కమిషన్ మద్రాసు

ఎంప్లాయ్‌మెంటు నోటీసు

నెం. 18/56/111.

సెంట్రల్ రైల్వే యొక్క సికింద్రాబాదు డివిజన్‌కొరకు రు. 60-130 శ్రేణిగల ప్రొబేషనరీఅకౌంట్సుక్లార్కుల 104 ఉద్యోగములకొరకు దరఖాస్తులు కావలెను (16 ఉద్యోగములు షెడ్యూల్డు కులముల వారికొరకును, 11 షెడ్యూల్డు అడవిజాతుల వారికొరకును, 9 ఆంగ్లోఇండియన్ల అభ్యర్థులకొరకును రిజర్వుచేయబడినవి)

వయస్సు:- 1-10-1956 నాటికి 18 మరియు 25 సంవత్సరములమధ్య. యోగ్యతలు:- మెట్రిక్యులేషన్ పరీక్షలోగాని దానికి సమానమగు యితర పరీక్షలోగాని ఉత్తీర్ణుడై యుండవలెను. పిలుకొనబడిన అభ్యర్థులు 3 నెలల ట్రేయినింగును పొందవలసియుండును ఉద్యోగములో వారిఉనికి ట్రేయినింగును విజయవంతముగా ముగించుట, ట్రేయినింగు అయినతరువాత, కోరబడిన డిపార్టుమెంటల్ టెస్టులో ఉత్తీర్ణతగుట మీద ఆధారపడియుండును. ట్రేయినింగు ముగియువరకును, కోరబడిన టెస్టులో ఉత్తీర్ణతగువరకును, వారికి పైమొత్తములు యొక్క కనీసవేతనము యియ్యబడును అనగా రు. 60/-లు మాత్రమే. ఇదిగాక నియమముల ననుసరించి కరువుభత్యము యియ్యబడును- ఇదితప్ప ఏవిధమైన అలవెన్సులు యియ్యబడవు.

2. మెట్రిక్‌లోగాని, దానిసమానమగు పరీక్షలోగాని క్రింద చూపబడిన మార్కులకంటె తక్కువ సంపాదించినవారు దరఖాస్తు పెట్టుకొనవలసినపనిలేదు. ఇంగ్లీషు, లెక్కలు 40% (35% షెడ్యూల్డు కులములవారికి మరియు షెడ్యూల్డు అడవిజాతులవారికి); శాస్త్రీయ భాషలు 35%; ఇతరవిషయములు 30% పైబాతములు ఇంటర్‌మీడియటుగాని, అంతకంటె ఎక్కువపరీక్షలోగాని ఉత్తీర్ణులైనవారికి అనువర్తించవు.

3. గరిష్ఠవయస్సు పరిమితి యింకొక 5 సంవత్సరముల వరకు షెడ్యూల్డు కులములవారు షెడ్యూల్డు అడవిజాతుల వారివిషయములో పొడిగించబడును. ఇంతేకాక సాధారణ రాయితీలమీద బోనఫైడ్ (నిజమైన) నిర్వాసులవిషయములో 40 సంవత్సరములవరకును, యుద్ధమునకు వెళ్ళిన వారివిషయములో అద్భుత పనిచేసిన కాలపరిమితివరకును పొడిగింపయియ్యబడును. అయితే ఇట్టివారు తమ దరఖాస్తులను ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీద్వారా యియ్యవలసియుండును. స్టేటు ప్రభుత్వముల సివిల్ సప్లయిస్ (ఆహారము) శాఖనుండియా ఇతరసంస్థలనుండియు, తగ్గింపబడిన వారివిషయములో, ఎవరినిగురించి రైల్వే మినిస్టరీనుండి అప్పుడప్పుడు ఆజ్ఞలువచ్చినవో వాటిననుసరించి, గరిష్ఠ వయస్సు (40 సంవత్సరముల వరకు) వారి సర్వీసుమేరకు, పొడిగింపబడును అయితే ఇట్టివారు, వారినికరమైనసర్వీసు సర్టిఫికేటును దరఖాస్తుతో జతపరుపవలెను,

4. దరఖాస్తులు నిర్ణీతఫారముమీద సమర్పింపవలెను. సొంతముగా ఒక రూపాయి (షెడ్యూల్డు కులములవారు, షెడ్యూల్డు అడవిజాతులవారు మరియు నిర్వాసులు నాలుగు అణాలు మాత్రమే) చెల్లించి దరఖాస్తుఫారమును ముఖ్య రైల్వేస్టేషన్లనుండి, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలనుండియు పొందవచ్చును. దరఖాస్తు ఫారముల కమిషన్ ఆఫీసులో స్టాకుచేయబడలేదు.

5. దరఖాస్తును అభ్యర్థి తానుసొంతముగా నింపవలెను. అది సెక్రటరీ, రైల్వే సర్వీసుకమిషన్, 68, గోపతినారాయణస్వామి బెట్టిరోడ్డు, న్యాగరాయనగర్ మద్రాసు- 17 కు 1-11-1956 నాడుగాని అంతకుముందుగాని, అవసరమగు యోగ్యతాపత్రముల ప్రతులతో చేరవలయును

6- జవాబునకై, టికట్టునుపెట్టిన కవరును పంపినవారికి, వ్యక్తిగతముగా, దరఖాస్తుఫలితము, నిర్ణయతేదీ ముగిసిన తరువాత సాధ్యమైనంత త్వరలో తెలుపబడును- ఇంతకంటె ఎక్కువగా, ఏ వ్యక్తితోగాని సంస్థతోగాని, అభ్యర్థుల ఎన్నికల విషయములో కమిషన్ ఉత్తరప్రత్యుత్తరముల జరుపజాలదని చింతిల్లుచున్నది- కమిషన్‌కు ఏ అభ్యర్థి అయిన సిఫారసు చేయించినయెడల అది అయోగ్యకరగా పరిగణింపబడును-

దసరాలో

మీకు మీ స్నేహితులకు

ఆనందదాయకము

★ గుల్‌బహార్ సెంటు.

★ ఇత్తరే గుల్‌బహార్.

గుల్‌బహార్ కంపెనీ, హైదరాబాద్.

బ్రాంచీలు : అఫ్‌జల్‌గంజ్-హైదరాబాద్.

మోజంజాహీ మార్కెట్-హైదరాబాద్.

REAL, హనుమకొండ-వరంగల్.

హైదరాబాదు పురపాలక సంఘము

18 అక్టోబరు 1956 సాయంత్రము 5 గంటలకు పురపాలక సంఘ హాలులో జరుగు సమావేశములో ఈ క్రింది విషయములుకూడ ఆలోచింపబడును.

21. శ్రీ ఎం. బాబూరావు మునిసిపల్ కౌన్సిలర్ తీర్మానము:- నాంపల్లిలో మార్కెటు నిర్మాణము.

22. శ్రీ రాంరావు డోకే మునిసిపల్ కౌన్సిలర్ తీర్మానము:- అక్టాయ్ జాయింటు కమిటీ సభ్యులకు సవారీ అలవెన్సు యిచ్చుట.

23. శ్రీ గులాం మహమ్మద్ ఖాన్‌లోధీ మునిసిపల్ కౌన్సిలర్ సూచన:- కార్పొరేషన్ హాలులో మాజీ మేయరు శ్రీ షహబుద్దీన్‌ఖాన్ చిత్రపట ఆవిష్కరణ.

పురపాలక సంఘ కార్యదర్శి

ప్రకటన

ఇందువలన సమస్తజనులకు తెలియజేయుడమేమనగా కవాడిగూడ నివాసస్తులగు శ్రీ కోదండ శ్రీహరివారు బంగారపు వస్తువులు మావద్ద గిర్వి పెట్టియుండిరి. అట్టి వస్తువులను ది 16/10/56 మంగళవారం రోజున మధ్యాహ్నము 11 గంటలకు సికింద్రాబాద్ జనరల్ బజారులో శ్రీ ఆర్. మదన్‌లాల్, నార్ల సోమయ్యగార్ల షరాపు దుకాణంలో అక్షను పెట్టగలము, సకాలమునకువచ్చి ఖరీదు చేసుకొనగలరు, కొనువారు నగదు రూపాయలు చెల్లించవలయును.

ఇట్లు

దానరి వీరయ్య

దసరా పండుగకు

మా పరిపోషకులకును, స్నేహితులకును

మా హృదయ పూర్వకమైన అభివందనములు అర్పించుచున్నాము.

నీలకంఠం నరసింలు

క్లాత్ మర్చంట్

సుల్తాన్‌బజార్ (కోఠిదగ్గర) హైదరాబాద్. ఫోన్ నెం. 4907.

A. A.

16-10-56 (మంగళవారము) (18 10 56) గురువారము సా॥ 2 30 గం॥ లకు తక్కువరేట్లతో ప్రత్యేక మ్యాటినీలు

సోభనాచల వారి

'కీలుగుఱ్ఱం'

తా॥ అంజలి- నాగేశ్వరరావు

అశోక్ — హైదరాబాద్.

(Trupix)

They all cried "Thief Thief", but who was the Thief?



RAJKAPOOR'S JAGTE RAHO

— Written & Directed by SOMBHU MITRA-AMIT MAITRA —

— Music.. SALIL CHAUDHURY Lyrics.. SHAILENDRA —

4 వ సంయుక్త వారము.

మా పోషకులందరకు శుభాకాంక్షలు

రాజ్‌కపూర్ వారి

"జాగ్‌తే రహో"

నటీనటులు:- రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారినవ్యాల్, నెమో, మోతిలాల్, స్మృతిబిశ్వాస్.

దర్శకత్వం; సాంభుమిత్ర, అమిత్ మైత్రా.

దిల్‌షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేడు రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 K॥

బుధవారము (7-10-56) న 3-30 K॥ ప్రత్యేకమ్యాటిని.

మేజస్టిక్ టాల్కీ.

(Cima.) నవయుగ రిలీజ్.

పండుగ సమయములకు ఆదర్శప్రాయమైన కానుక.

జె. బి. మంఘారామ్స్

క్వాలిటి బిస్కట్లు అండ్ కన్ఫెక్షనరి

జె. బి. మంఘారామ్

అండ్ కో.,

గ్వాలియర్ హైద్రాబాద్-(ద)

Kamal.

డాక్టరకు, పోషకులకు మరియు స్నేహితులకు ఈ క్రింది మెడికల్ హాల్సునుండి ★ దసరా శుభాకాంక్షలు ★

రాయల్ అఫ్‌జల్‌గంజ్, హైద్రాబాద్ ఫోన్: 4383.

గుప్త ఆబిడ్ రోడ్, హైద్రాబాద్ ఫోన్: 5356

ఓం చార్‌కమాన్, హైద్రాబాద్ ఫోన్: 5848,

అమర్ స్టేషన్‌రోడ్, సికింద్రాబాద్ ఫోన్: 6821.

రాయల్ సుల్తాన్‌బజార్, హైదరాబాద్ ఫోన్: 4977.

క్రమమైన డిస్పెన్సింగ్ - త్వరితమైన సర్వీస్ అండ్ సరసమైన ధరలు.

A. A.

నేటి రాత్రి

రేపు సా॥ 3-30 K॥ ప్రత్యేక మ్యాటినీ.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.

(Trpix)

Edited, Printed & Published by N. Narotham Reddy, M.A, at the Golkonda Publications Ltd, Hyderabad